గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 191, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శనివారం - 17 - ఆగష్టు - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కోల్‌కతా వైద్యురాలి కేసు.. సీబీఐకి మమతా అల్టిమేటం

### కోల్‌కతా హత్యాచారం

### కోల్‌కతా ప్రభుత్వ వైద్య విద్యాసంస్థ ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ఆవరణలో అత్యాచారం, ఆపై హత్య జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.



కోల్‌కతా హత్యాచారం కోల్‌కతా ప్రభుత్వ వైద్య విద్యాసంస్థ ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ఆవరణలో అత్యాచారం, ఆపై హత్య జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. కామాంధుల కర్కశత్వానికి ఓ యువ వైద్యురాలు బలైంది. సమాజం తలదించుకోవాల్సిన మిగతా..2లో

## రష్యాలోని పట్టణాన్ని ఆక్రమించిన ఉక్రెయిన్

సుద్జా పట్టణం తమ నియంత్రణలోనే ఉందని ప్రకటన

టౌన్ లో మిలటరీ కమాండర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రయత్నాలు

సుద్జాకు 45 కి.మీ. దూరంలోని గ్లుష్కోవ్ వైపుగా కదులుతున్న ఉక్రెయిన్ ఆర్మీ




రష్యా భూభాగంలోకి ఇప్పటికే అడుగుపెట్టిన తమ బలగాలు ప్రస్తుతం ఓ కీలక పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ ప్రకటించారు. ఉక్రెయిన్ బలగాలు రష్యా సరిహద్దు దాటి కస్క్ ప్రాంతంలోకి ప్రవేశించిన తర్వాత సుద్జా టౌన్ ను ఆక్రమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ రష్యన్ టౌన్ పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. ఇక్కడ ఉక్రెయిన్ మిలటరీ కమాండర్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు జెలెన్ స్కీ వివరించారు.

## పారిస్ ఒలింపిక్స్ క్రీడా చరిత్రలో మేలిమలుపు



**పారిస్ ఒలింపిక్స్ భారతదేశ క్రీడా చరిత్రలో ఓ మేలిమలుపు అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.**

**ఇవాళ ఆయన ఢిల్లీలో ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులతో సమావేశమయ్యారు.**

పారిస్ ఒలింపిక్స్ భారతదేశ క్రీడా చరిత్రలో ఓ మేలిమలుపు అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆయన ఢిల్లీలో ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పతాకాలు గెలుచుకున్న అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు. క్రీడాకారులంతా శక్తి వంచన లేకుండా పోరాడటం గర్వకారణంగా ఉందని అన్నారు.

మిగతా..2లో

## పాత మిత్రుడితో గొప్ప సమావేశం

**ఇవాళ నా పాత స్నేహితుడితో సమావేశం గొప్పగా జరిగింది**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం కావడం తెలిసిందే.**

**దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.**




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం కావడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.'అమరావతిలో ఇవాళ నా పాత స్నేహితుడు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో సమావేశం గొప్పగా జరిగింది. ఆర్థికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ని దృష్టిలో ఉంచుకుని మేధావులు, పారిశ్రామిక దిగ్గజాలు సభ్యులుగా ఏపీ ప్రభుత్వం ఓ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తోంది. ఈ టాస్క్ ఫోర్స్ కు నటరాజన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్ గా వ్యవహరిస్తారని సంతోషంగా ప్రకటిస్తున్నాను. అంతేకాదు, అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటీటివ్ నెస్ (జీఎల్ సీ)లో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించింది. ఇక, విశాఖలో టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించాం. ఏపీని ఇతర ప్రాంతాలతో మరింతగా అనుసంధానించేలా ఎయిరిండియా, విస్తారా విమానయాన సేవల విస్తరణ పైనా వివిధ రంగాల్లో భాగస్వామ్యంపైనా చర్చించాం' అని సీఎం వివరించారు. కాగా, ఈ సమావేశంలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలను ఏర్పాటు చేయడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా పలు శాఖల్లో కొత్త పాలసీల రూపకల్పనపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది.ఈ క్రమంలో నేడు(శుక్రవారం) చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ భేటీ అయ్యారు. ఉదయం 10.30 గంటలకు వీరి సమావేశం ప్రారంభమైంది. విశాఖలో టీసీఎస్ డెవలెప్‌మెట్ సెంటర్ ఏర్పాటుపై టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్‌తో చర్చించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్టర్‌లో తెలిపారు. ఏపీలో ఎయిర్ ఇండియా,

## 100 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం

**పెట్టుబడి దారులకు గమ్యస్థానంగా ఏపీ: మంత్రి లోకేష్**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.**



గుంటూరు, : రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లు నిన్న(గురువారం) పున:ప్రారంబమయ్యాయి. ఈ సందర్భం మంత్రి నారా లోకేష్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. 2019 సెప్టెంబర్ వైసీపీ కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం అని చెప్పారన్నారు. అయితే సర్వే ర్యాలీలో జగన్ రెడ్డి ఫోటో వెయ్యడానికి వేల కోట్లు ఖర్చు చేశారని..అలాంటిది అన్న క్యాంటీన్లకు నిధులు లేవు అని చెప్పారని మండిపడ్డారు. రూ. 200 కోట్లతో అన్న క్యాంటీన్లను నడపించవచ్చారు. సర్వే రాళ్ళ కోసం ఖర్చు చేసిన డబ్బుతో 3 ఏళ్లు అన్న క్యాంటీన్లు నడిపించచ్చన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు పేదవారిని అవమానించారన్నారు. పేద ప్రజల కోసం ఎవరు పని చేస్తున్నారు అనేది ప్రజలు పరిశీలించాలని తెలిపారు. మంగళగిరి నియోజవర్గం చేనేత వర్గాలకు జీఎస్టీ తొలగింపుకు కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.కాగా.. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గుడివాడలో ముఖ్యమంత్రి

## లచ్చన్నను అవమానించిన వైసీపీ నేతలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు



### విర్రవీగిన వారికి ప్రజలు వాత పెట్టారన్న మంత్రి

### గౌతు లచ్చన్నకు కులం, మతం లేవని వ్యాఖ్య

సర్దార్ గౌతు లచ్చన్నను అవమానించిన వైసీపీ నేతలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన శ్రీకాకుళం జిల్లాలోని లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాలకు లచ్చన్న చేసిన సేవలను మంత్రి గుర్తుచేసుకున్నారు. రైతుల కోసం ఆయన శ్రీకాకుళం మిగతా..2లో

## అయ్యన్న భాషకు మనస్తాపం చెందా

### ఎన్ని కేసులు పెట్టినా భయపడను: విచారణ అనంతరం జోగి రమేశ్

### చంద్రబాబు నివాసంపై దాడి కేసులో విచారణకు హాజరైన జోగి రమేశ్



గుంటూరు, : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డిపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడిన భాషకి మనస్తాపం చెందానని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తిని అసభ్యంగా మాట్లాడటం సమంజసంగా లేదన్నారు. ఈ కారణంతోనే చంద్రబాబు ఇంటి వద్ద నిరసన తెలిపానని వివరణ ఇచ్చారు. ఆ కేసులో పోలీసులు తనకు నోటీసులు ఇచ్చారని... పోలీసులకు పూర్తి సమాచారం ఇచ్చానన్నారు.నోటిఫికేషన్ ఇచ్చిన భూమి మాత్రమే తన కుమారుడు కొనుగోలు చేశారన్నారు. పదవులు రానివారు పదవుల కోసం తనను తిడున్నారని మండిపడ్డారు. "ఏదైనా కక్ష్య ఉంటే నాపై చూపించుకోండి. పిల్లల జోలికి ఎందుకు.. నేను ఎటువంటి తప్పు చేయలేదు" మిగతా..2లో

## ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం

**ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.**

**రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారం నాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు.**



అమరావతి, : ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారం నాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ వాహక నౌక నింగిలోకి దూసుకుపోయి ఈవోఎస్-8 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిందన్నారు. మన అంతరిక్షరంగ నిపుణులు దేశంకోసం ఎంతగానో తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారన్నారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వాతలపై మిగతా..2లో

## బీజేపీలో.. బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధం!




**బీజేపీలో బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని అన్నారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. ఇప్పటివరకు దీనికి సంబంధించిన చర్చ కూడా బీజేపీలో జరగలేదని అన్నారు.**

బీజేపీలో బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని అన్నారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. ఇప్పటివరకు దీనికి సంబంధించిన చర్చ కూడా బీజేపీలో జరగలేదని అన్నారు.ఈ విధంగా బీఆరెస్ నేతలు అనుకుంటున్నారేమో.? అవే మాటలను యధావిధిగా కాంగ్రెస్ నేతలు ఇప్పుడు తిరిగి చెప్తున్నారని ఈటల అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల రుణమాఫీని మమా అనిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ వివాదాస్పద వ్యాఖ్యలు**

**తాజాగా తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకున్న బీఆర్ఎస్ నేత**

**మహిళలను కించపరిచే ఉద్దేశం తనకు లేదన్న కేటీఆర్**

**అలాగైతే.. మా ఆడబిడ్డ జైల్లో ఉండేదా?: కేటీఆర్**




స్వాతంత్ర్య దినోత్సవం నాడు పార్టీ నేతల సమావేశంలో చేసిన కామెంట్స్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై ఆయన తాజాగా స్పందించారు. యధాలాపంగా చేసిన కామెంట్స్‌కు విచారం వ్యక్తం చేస్తున్నట్టు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు చేశారు. మహిళలను కించపరిచే ఉద్దేశం తనకు ఎప్పుడూ లేదని అన్నారు.

"నిన్న పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల మా సోదరీమణులకు మనస్తాపం కలిగితే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు." అని ఎక్స్ వేదికగా కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు.

నిన్నటి పార్టీ నేతల మీటింగ్‌లో కేటీఆర్ ఏమన్నారంటే..

ఉచితంగా బస్సుల్లో వెళ్తున్న కొందరు కూరగాయలు అమ్మడం, బ్రష్ చేయడం, వెల్లుల్లి ఒలుస్తూ, కుట్లు వేస్తూ కనిపించడంపై కేటీఆర్ స్పందించారు. కుట్లు, అల్లికలే కాదు, అవసరమైతే డ్యాన్సులు కూడా చేసుకోండని అన్నారు.

## 'అగ్నిమ్యాన్'కు అధికార లాంఛనాలతో అంతక్రియలు




- తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- 'అగ్నిమ్యాన్'(అగ్ని క్షిపణి పితామహుడు)గా పేరొందిన అగ్ని క్షిపణుల రూపకర్తగా గుర్తింపు పొందిన ప్రముఖ డీఆర్డీఓ శాస్త్రవేత్త డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ (84) హైదరాబాద్‌లో ఆగస్టు 15న తుదిశ్వాస విడిచారు.

'అగ్నిమ్యాన్'(అగ్ని క్షిపణి పితామహుడు)గా పేరొందిన అగ్ని క్షిపణుల రూపకర్తగా గుర్తింపు పొందిన ప్రముఖ డీఆర్డీఓ శాస్త్రవేత్త డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ (84) హైదరాబాద్‌లో ఆగస్టు 15న తుదిశ్వాస విడిచారు.ఈ మేరకు డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ శాంతి కుమారి మిగతా..2లో

# కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): ఉచిత బస్సుల సౌకర్యంపై తెలంగాణ మహిళమనుల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి ర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు లిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి లి ఫ్రీ బస్సుల పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరియు ఆరు గ్యారెంటీల పథకాలను చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సుహాసిని రెడ్డి, శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## యువత మత్తుకు బానిస కావద్దు

### కొమరం భీమ్ గుత్తి కోయ గుంపులో పోలీసుల విస్తృత తనిఖీలు.




ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: గంజాయి మాదకద్రవ్యాల మత్తులో గ్రామీణ ప్రాంత యువత మగ్గుతున్నారని మత్తు పదార్థాలకు బానిస కావద్దని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమరం భీం గుత్తి కోయ గుంపులో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం లో భాగంగా మత్తును తరిమికొడదాం యువతను కాపాడుకుందాం. మత్తుతో జీవితం చిత్తు చేసుకోకండి అంటూ నినాదంతో గూడాలలో అవగాహన కల్పించారు. సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ,అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదుని. ఎవరైనా కొత్త వ్యక్తులు గూడాలలో సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఆఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలు తొలగించాలని వినతిపత్రం

### మదర్సా అధ్యక్షులు అబ్దుల్ జావిద్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణంలోని మార్కెట్ లో గల కబ్రాస్తాన్ ను శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ కు మదర్సా అధ్యక్షులు అబ్దుల్ జావిద్ మరియు ఆల్ హుదా అధ్యక్షులు అబ్దుల్అలీం లు ఒక వినతిపత్రం అందించారు. కబ్రా స్తాన్ లో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కల వల్ల అంత్యక్రియల కార్యక్రమానికి చాలా ఇబ్బందికరంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

## మందకృష్ణ మాదిగను కలిపిన కుండ భానుచందర్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డ్ యువ నాయకులు కుండ భానుచందర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాస్ రేగడి మారేపల్లి సుధాకర్. ఈ సందర్భంగా కుండ భానుచందర్ , మారేపల్లి సుధాకర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అన్న గారు గత 30 సంవత్సరాల నుండి ఏ బి సి డి వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ, పేద బడుగు బలహీన వర్గాలకు పథకాలు అందే విధంగా పోరాటం చేశారని వారన్నారు, ఆరోగ్యశ్రీ ,వృద్ధుల, వితంతువుల పెన్షన్, అనాథ పిల్లలకు పెన్షన్, ప్రతి ఒక్కరికి ఆరోగ్యాల బియ్యం, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలపై పోరాడి అందులో విజయం సాధించి ఆ ఫలాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృష్ణ మాదిగ ఉద్యమించాలని కుండా భానుచందర్ అన్నారు, ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కృష్ణ మాదిగ ఎదుర్కొన్న మరియు సాధించిన పథకాలపై కుండ భాను చందర్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ అన్నగారిపై త్వరలో పాట రాబోతున్నట్లు కూడా భానుచందర్ తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఎంతోమంది కళ్ళలో ఆనందం నింపిందని అని కూడా వారన్నారు, మందకృష్ణ మాదిగ అన్నగారిపై రాచకొండ రమేష్ రచనల్లో సింగర్ జూపాక శివ , పాట చాలా అద్భుతంగా వచ్చిందని కుండబాంచందర్ తెలిపారు త్వరలో ఈ పాటను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏబిసిడి వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ అన్న గారి చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు కుండ భానుచందర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు యువ నాయకులు కుండ భానుచందర్,మారేపల్లి సుధాకర్, కొంపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన

### మున్సిపల్ కమిషనర్ టీ మోహన్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పలువార్డులలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఆటోలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని తెలిపినారు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వకుంటే ఇండ్ల నుంచి వెలువడే చెత్తను స్వీకరించబడదని తెలిపారు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని



ప్రజలందరూ సహకరించాలని కోరినారు మెట్పల్లి మున్సిపల్ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు ప్లాస్టిక్ కవర్ వాడకుండా జ్యూట్ బ్యాగులు వాడాలని తెలిపినారు పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయాలని దోమల నివారణ కొరకు యాంటీ లార్వాస్ప్రే ఫాగింగ్ చేయించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ నిజాం పాల్గొన్నారు

## అల్లకట్టు సత్యనారాయణ కి లైఫ్ టైమ్ అచీవ్ మెంట్

### జీవిత సాఫల్య పురస్కారం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణ రెవిన్యూ డివిజన్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ. ఎస్ జిల్లా అధ్యక్షులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హార్ట్ ఫుల్ నెస్ టీచర్ అవార్డు గ్రహీత అంతర్జాతీయ హింది గౌరవ సమ్మాన్ గ్రహీత, కబీర్ సమ్మాన్ గ్రహీత, గురు రత్న సమ్మాన్ గ్రహీత అంతర్జాతీయ యోగ గౌరవ సమ్మాన్ గ్రహీత, గ్రీన్ యొద్ద సమ్మాన్ గ్రహీత, అఖిల భారత కావ్య శిరోమణి గ్రహీత అల్లకట్టు సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్ హింది టీచర్ కు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శ్రీ సత్య ఇందిర ఫౌండేషన్ జైపూర్ వారు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు (జీవిత సాఫల్య పురస్కారం )ను జాతీయ భాష హింది ప్రచారం, వివిధ సేవలకు గుర్తింపు గా ఈ అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు బంధు -మిత్రులు అభినందనలు తెలియజేసారు

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు వినతి పత్రం

### వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు విజ్ఞప్తి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలుకు వనపర్తి జిల్లాకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కు శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్నకేశవులు మహాజన్ ఈ సందర్భంగా ఎస్సీల సమస్యలు పలు డిమాండ్ల పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ తోపాటు ఎంఎస్ఎఫ్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు విజ్ఞప్తి చేశారు,పెండింగ్ లో ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయడం,గతంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఫైల్స్ క్లియర్ చేసి సబ్సిడీ డబ్బులు విడుదల చేయడం ,జనాభా ప్రాతిపదికన మాదిగలకు 75% నిధులు కేటాయించడం,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి మాదిగ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం,నూతన రుణాల మంజూరు కోసం తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వడం, గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల కాకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కనుక తక్షణమే నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరుతున్నాం. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన 75% నిధులను మాదిగలకు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గతంలో జనాభాకు తగిన స్థాయిలో రుణాలు అందకపోవడం వల్ల మాదిగలకు తీవ్ర న్యాయం జరిగింది. తమరి హయాంలో మాదిగలకు న్యాయం చేయాలని కోరుతున్నాం. ఇకపోతే మాదిగ వాడలు అనేక సమస్యలకు నిలయాలుగా ఉన్నాయి. వాటి పరిష్కారం కోసం మౌలిక సదుపాయాలను కల్పించడానికై ఎస్సీ సబ్ ప్లాన్ బడ్జెట్ ను విడుదల చేయాలని కోరుతున్నాం. తద్వారా రోడ్లు, డ్రైనేజీ, వాటర్ ట్యాంకు నిర్మాణాలతో పాటుగా ప్రతి మాదిగ వాడలో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం.అలాగే నూతన రుణాలను మంజూరు చేయడం కోసం కూడా తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు శివ నాయక్ బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మొలకలపల్లి పరుశరాముడు మాదిగ ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

## గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్...

### ప్రిన్సిపల్ ఫణి కుమార్...




మెదక్ ,(గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు, ఐదు నుండి 9వ తరగతి వరకు గల (బ్యాక్ లాగ్ సీట్లు) ఖాళీ సీట్లను భర్తీ చేయుటకు అర్హత గల ఎస్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామని పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంట తీసుకుని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఆగస్టు 19/08/2024 తేదీన ఉదయం 9 గంటలకు కౌడిపల్లి లోని పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ఈ బ్యాక్లాగ్ సీట్లు భర్తీ చేయుటకు మొదట వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు.

## నిందితులను ఉరి తీయాలి

### మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ - ఇస్లామియా అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): కోల్ కతా లో యువ డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ ు ఇస్లామియా అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. కోల్ కతా లో ట్రైనీ డాక్టర్ పై కామందులు అత్యాచారం చేసి అత్యంత దారుణంగా హత్య చేయడం దారుణం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజే ఇలాంటి సంఘటన జరగడం సిగ్గు చేటని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వదిలి నిందితులను ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రామవరం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ద్రౌపతి తో మొక్కలు నాటించిన

### ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన రామవరం పట్టణం లో ప్రకృతి హరిత దీక్షలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ బస్తి రామవరంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 150 మొక్కలు కానుగా, అల్లనేరేడు, మారేడు, చింత, పూల, ఔషధ మొక్కలు నాటి నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ద్రౌపతి (హెచ్ ఎం) మొదటి మొక్కను నాటి వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేయాలని చెబుతూ మొక్కల రాజశేఖర్ చేస్తున్న విశేష ప్రకృతి సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎం బాబురావు కె వెంకటేశ్వర్లు డి విజయ హెచ్ రామారావు డి ఇందిరా బి వెంకటేశ్వర్లు జి ఇందిరా దేవి బి వెంకట కృష్ణారెడ్డి బి శైలజ,స్వర్ణ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,11 వ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, 10 వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ మహిళ డ్వాక్రా గ్రూప్ సభ్యులు భారతి జానకి తదితరులు,మరియు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొని ప్రకృతి గురించి విశేష సేవలు చేస్తున్న కొట్టూరు సుర్వి అలియాస్ మొక్కల రాజశేఖర్ ను అభినందించారు.

## రుణమాఫీ అయిపాయే

### నీ రాజీనామా ఏడపాయే.. అగ్గిపెట్ట హరీశ్ రావు

### హైదరాబాద్ లో మైనంపల్లి పేరిట వెలిసిన ఫ్లెక్సీలు

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): పంట రుణాలు మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని




నెరవేర్చడంతో హరీశ్ రావు రాజీనామా చేయాలని సికింద్రాబాద్ లో ఫ్లెక్సీలు వెలిశాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై ఫ్లెక్సీలు కలకలం రేపు తున్నాయి. రాత్రికి రాత్రే మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంత రావు అభిమానుల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన కొందరు హరీశ్ రావు రాజీనామాకు డిమాండ్ చేశారు. దమ్ముంటే రాజీనామా చెయ్.. రుణ మాఫీ అయిపోయే.. నీ రాజీనామా ఏడబోయే.. అగ్గిపెట్ట హరీశ్ రావు' అని రాసి ఉన్న ఫ్లెక్సీ లను సికింద్రాబాద్, ప్యాట్నీ, ప్యారడైజ్, రసూల్ పుర, బేగంపేట్, పంజాగుట్ట సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఆగష్టు 15 వరకు రాష్ట్రం లోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేసి చూపిస్తే తాను రాజీనామాకు సిద్ధం అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.ఈ సవాల్?ను గుర్తుచేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఖమ్మం జిల్లా వైరా సభలో చీము నెత్తురు, సిగ్గు శరం ఉంటే హరీశ్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయా లన్నారు. రాజీనామా చేస్తే సిద్దిపేటకు పట్టిన పీడ విరగడ అవుతుందని ధ్వజమెత్తారు. ఒకవేళ రాజీనామా చెయ్య కపోతే అమరుల స్థూపం దగ్గర హరీష్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి ఉత్సవ సభలో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు సన్మానం



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ లోని చిక్కడపల్లి కల్లు కాంపౌండ్ ఎదురుగా బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన దళిత బహుజన విప్లవ వీరుడు స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బాలగోని బాలరాజు గౌడ్, అయిలి వెంకన్న గౌడ్ మరియు ఎలికట్టి విజయ్ కుమార్ లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభ కార్యక్రమంలో బీసీ సంఘం గౌడ కుల సంఘ నాయకులతో పాటు బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 332 వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్(గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన ఎర్ర భద్రమ్మ - సాంబయ్య దంపతుల కుమరుడు “ ఎర్ర అనిల్ మాస్టర్ పుట్టినరోజు “ సందర్భంగా ఎర్ర అనిల్ మాస్టర్ సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 332 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర అనిల్ , ఇనుగాల సందీప్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుడు, ఏఐటీయూసీ నేత తిప్పారపు ఎల్లయ్య కు ఘన సన్మానం

### మాదిగ సంక్షేమ సంఘం, అంబేద్కర్ భవన్ రామవరం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం పట్టణ అంబేద్కర్ భవన్ నందు మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎల్లయ్య సింగరేణి సంస్థలో 1988లో ఉద్యోగంలో చేరి ఏ 1 గ్రేడ్ ఫిట్టర్ గా పీవీకే 5 ఇంక్లైన్ గనిలో జూలై 10 2024న దాదాపు 38 సంవత్సరాలు సింగరేణికి సేవ చేసి పదవి విరమణ పొందడం జరిగిందని, సింగరేణి కార్మికుల హక్కులు సాధన కోసం అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందని, ఎల్లయ్య కమ్యూనిస్టు భావాలతో విద్యార్థి దశ నుండే 1977లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చురుకైన పాత్ర పోషించి అంచలంచెలగా ఎదిగి ప్రజానాట్యమండలిలో కళాకారుడిగా ఉంటూ సిపిఐ, ఏఐటియుసి సీనియర్ నాయకుడిగా ఉంటూ మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులుగా కొనసాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా నాయకులు సావటి స్వామి, బొంకూరి పోశం, తిప్పారపు రాయలింగు, కొత్తూరు మదనయ్య, మాటేటి గోపాల్, గంటాడి కోటేశ్వరరావు, కాంపెల్లి దుర్గయ్య, ఇండిగపెల్లి శంకర్, జంగం కృష్ణ, ఓడ్డూరి హరిబాబు, బరిగెల స్వామి,మాటేటి అంజయ్య, సూదనాల రమేష్, మన్నెంపెల్లి మోహన్,చెరుపల్లి కోటేశ్వరరావు, మల్లారపు కొమరయ్య, సామర్ల సారయ్య,ఇల్లందుల పోచయ్య, టంగుటూరి భీమయ్య, కె. నర్సయ్య, నమిళ్ళ శేఖర్ , కృష్ణ, తిప్పారపు ఎల్లయ్య కుమారులు టి. యశ్వంత్, టి. జస్వంత్, నాయకులు పెయ్యల రంగారావు,పాటి మోహన్,షేక్ నాగుల్ మీరా, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు టీం దగ్గడ్స్ సాయి కుమార్, దగ్గడ్ ప్రేమ్



బోయిన్పల్లి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్లోని న్యూ బోయిన్పల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు దగ్గడ్ సేవా ట్రస్ట్ వారు ఘనంగా నిర్వహించారు. తదనంతరం స్కూల్లోని వందమంది విద్యార్థి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్సిల్లు పెన్స్ అందజేశారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహా వీరులు గురించి వారి జైలు జీవితాల గురించి ప్రస్తావించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు కూడా అలాంటి మార్గంలోనే నడిచి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని టీం దగ్గడ్స్ సాయికుమార్ దగడ్ ప్రేమ్ తెలియజేశారు ఎందరో మహానుభావులు పోరాట ఫలితమే మన దేశ స్వాతంత్రం, స్వాతంత్ర సమరయోధులకు జైహింద్ అన్ని తెలియచేసారు.తదనంతరం ఈ కార్యక్రమంలో దగ్గడ్స్ సేవా ట్రస్ట్ మెంబెర్స్ ఇంచార్జ్ సాయి స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన..



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): కోల్ కతా లో ట్రైనీ డాక్టర్ పై కామందులు అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా హత్యకు గురైన యువ డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని, న్యాయం జరగాలని కోరుతూ.. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ముస్లిం యువకులు కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు. అత్యాచార, హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీంపుర, గాజులపేట్, ఇస్లాంపుర, బార్కత్పుర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తీజ్ నిమజ్జనానికి ఎమ్మెల్యే ను ఆహ్వానించిన కమిటీ సభ్యులు





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): గోర్ బంజారా తీజ్ ఉత్సవాల ముగింపు వేడుకకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ఆహ్వానించిన తేజ్ ఉత్సవ కమిటీ సభ్యులు లంబాడీలు ఘనంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ ఈ తీజ్ పండుగను 8 రోజులపాటు పూజించి 9వ రోజు నిమజ్జనం చేస్తారు ఆషాడ మాసంలో జరిగే థతీజ్ సంబరాలు టేకులపల్లి మండలంలో 36 పంచాయతీలలో ఉన్న లంబాడాలు ఘనంగా నిర్వహించారు ఈనెల ఆదివారం తేజ్ నిమజ్జన మహోత్సవం కార్యక్రమం ఉంటుందని ప్రతి తండాలో బోగ్ బండా రో కార్యక్రమం జరుపుకోవాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తీజ్ నిమజ్జనానికి ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తీజ్ కమిటీ సభ్యులు, ధారావత్ ప్రేమ్చంద్ నాయక్, బోడ మంగీలాల్ నాయక్, భూక్యా కిషోర్ సింగ్,భూక్యా నాగేష్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరం ద్వారా పలు సమస్యలు విన్నవించిన

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాతాంగి లింగయ్య, లక్ష్మీనారాయణ.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణిలో గత 30 నుండి 40 సంవత్సరాలుగా గాలి వెలుతురు లేని భూగర్భ ఘనీ లోకి దాదాపు 300 మీటర్ల లోతుల్లో ఉన్న బొగ్గును వెలికి తీసే క్రమంలో ఆ కష్టం మీకు విధితమే 1992 సంవత్సరంలో సింగరేణి మూసివేసే పరిస్థితుల్లో ఉన్నప్పుడు మేము ఎంతో శ్రమించి సంస్థను లాభాలు గడిచేందుకు మేము ఎంతో కృషి చేశాను కానీ నేడు అతి తక్కువ పెన్షన్తో వృద్ధాప్యంలో ఆవరించిన రోగాలతో మందులు కొనలేని దుర్భర జీవితం కొనసాగిస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభయ హస్తాలు ప్రకటించి పేద వర్గాలను ఆదుకున్నట్లుగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేసి మాకు గౌరవప్రదమైన జీవితం ప్రసాదించి మా ఈ క్రింది కోరికలు నెరవేర్చాలి : 1) ప్రతి సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలి. 2) వృద్ధాప్య ఆసరా పింఛన్ ఇవ్వాలి. 3) ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలు కల్పించాలి. 4) 200 గజాల ఇంటి స్థలం లేదా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షులు మాతంగి లింగయ్య, కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి అన్నెం లక్ష్మీనారాయణ, నాయకులు దూళికట్ల లింగం, మనోహర్, ఈశ్వరయ్య, దానయ్య, వెంకటయ్య,బాబురావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట్ లో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): ఫ్రీ బస్సు పై తెలంగాణ మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడినందుకుగాను మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసినారు. ఫ్రీ బస్సు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక బి ర్ ఎస్ పార్టీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ డి కృష్ణ దావూద్ ప్రభు లింగం నారాయణ ఆచారి ఈ శ్రీనివాస్ బి సత్తయ్య అరుణ్ ఆంజనేయులు ఎర్ర పోచం మైసయ్య శ్రీనివాస్ గౌడ్ సోను మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వార్డెన్ ఎండి ఇస్మాయిల్ ని సన్మానించిన

### మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): శుక్రవారం రోజున మహబూబాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వార్డెన్ ఎండి ఇస్మాయిల్ కి ది.15.8.2024 న.స్వతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ వార్డెన్ అవార్డు వచ్చిన సందర్భంగా వారికి శుక్రవారం వారి స్కూల్ లో ప్రిన్సిపాల్ జ.శ్రీనివాసరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వరంలో సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి హరుణ్ శాలువాతో సన్మానించి, పూలేబొక్కేతో సత్కరించారు. వారితోపాటు మైనార్టీ నాయకులు ఎండి అలీమ్ పాషా, ఎండి జైరుద్దీన్, భువనగిరి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్ పాల్గొని సన్మానించారు.

# గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

## జిల్లా పోలీస్ సమీక్షలో మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజిపీ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ స్వాగతం పలికారు.అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ గారు వివరించారు.ఈ సందర్భంగా ఐజీ గారు మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నిషేధిత మావోయిస్టులు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయమని,అంతే ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,5ఎస్ అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను,ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు.అనంతరం హెడ్క్వార్టర్స్ ప్రాంగణంలో ఐజీ మరియు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపీఎస్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను,పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఏవో జయరాజు మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కూలి భరోసా పథకం ఏర్పాటు చెయ్యాలి

### కూలీ భరోసా కింద ప్రతి నెల 10,000 ఇవ్వాలి. బి కే యం యు రాష్ట్ర అధ్యక్షులు కలకోట కాంతయ్య.

### ఉపాధి హామీపథకం కూలిలకు రోజు కి 500 ఇవ్వాలి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ: వ్యవసాయ కార్మికులకు కూలి భరోసా పథకం ఏర్పాటు చేయాలని బి కే యం యు రాష్ట్ర అధ్యక్షులు కలకోట కాంతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వీసంశెట్టి పూర్ణచందర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు కూలి భరోసా కింద ప్రతినెల రూ: 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల సంక్షేమం పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు. అనంతరం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పల్లెల్లో పని చేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజుకు 500 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బి కే యం యు రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, రాష్ట్ర బి కే యం యు నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, బి కే యం యు జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య, ఎస్ డి సలీమ్, అలవాల సీతరాంరెడ్డి, గుగులోత్ రాంచందర్, బండి నాగేశ్వరావు, పేరాల శ్రీనివాస్, బానోత్ గోవింద్, ఊకే నారాయణ, జి.రామకృష్ణ, సుంకేపాక ధర్మ, బొర్రా కేశవలు, దారా శ్రీనివాస్, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి!!

## సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే విజయ రాములు డిమాండ్ చేశారు, రాష్ట్రంలోని కాక వనపర్తి పట్టణ పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములుడిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా ఆఫీసులో సిపిఐ పట్టణ నిర్మాణ కౌన్సిల్



విస్తృతస్థాయి సమావేశం గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విజయ రాములు పాల్గొని మాట్లాడారు. 2008 భూ పోరాటంలో పట్టణంలో అర్హులైన 685 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని,ఇంతవరకు ఇండ్లు నిర్మించలేదన్నారు. వీరు కాక చాలామంది అర్హులైన పేదలు ఉన్నారని అందరికీ న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వంకొత్త రేషన్ కార్డులు ప్రకటించిందని వెంటనే ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం లో రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించి, కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారని విచారించి అర్హులందరికీ కార్డులు ఇవ్వాలన్నారు. వనపర్తిలో డ్రైనేజీ సమస్యతో వస్తున్నాయని, అండర్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. చాలా ఏళ్లుగా ఇది హామీగానే మిగిలిందన్నారు. రోడ్ల విస్తరణలో తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఐదేళ్ల క్రితం శ్రీనివాసపూర్, రాజనగరం, మర్రికుంట, నాగవరం, నర్సిం గాయపల్లి గ్రామాలను వనపర్తి మున్సిపాలిటీలో విలీనం చేశారని ఇప్పటివరకు కనీస వసతులు కల్పించడంతో విఫలమయ్యారన్నారు. రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు వెంటనే కల్పించాలన్నారు. పట్టణంలో పార్కుల స్థలాలు అన్యాక్రాంత మయ్యాయని విచారణ జరిపి మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని, ప్రజలకు ఉపయోగపడే రీతిలో పార్కులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం జరుగుతోందన్నారు. పట్టణ సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు జయమ్మ, శిరీష, ఎర్ర కుర్మయ్య, లక్ష్మీనారాయణ, చిన్న కురుమన్న, ఎత్తం మహేష్, ఎత్తం విష్ణు, చంద్రశేఖర్, చిన్న వెంకటేష్, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా కళాశాలలో నూతనముగా ఏర్పాటు చేసిన ఆంగ్ల ప్రయోగశాల ను ప్రారంభించిన

## సింగరేణి ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు ఇంగ్లీషు భాష నందు ప్రావీణ్యాన్ని పెంచుకొనుటకువీలుగా ఏర్పాటు చేసిన ఆంగ్ల ప్రయోగశాలను సింగరేణి ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ప్రారంభించారు. ఈ సంధర్భముగా సింగరేణి ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్ల ప్రయోగశాల ద్వారా విద్యార్థులు ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని మరింత మెరుగుపర్చుకొనేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుంది అని, ప్రస్తుత కాలములో ఉన్నత విధ్యాభ్యాసం మరియు ఉద్యోగ సాధన లో ఇంగ్లీషు భాష పై పట్టు సాధించటం మరియు అనర్గళముగా మాట్లాడటం చాలా ముఖ్యం అని అందులో అలా మన సింగరేణి విధ్యార్థినులు కూడా ఇంగ్లీషు బాష పై పట్టు సాధించాలానే ఉద్దేశం తో ప్రయోగశాలను సింగరేణి విద్యాసంస్థల్లోనూ ప్రవేశపెట్టాలనే ఉద్దేశం తో బెంగళూరుకు చెందిన తలియోలా ఇన్ఫోటెక్ సంస్థ వారిచే రూపొందించిన సాఫ్ట్ వేర్ తో సింగరేణి మహిళా కళాశాల నందు మొత్తం 13.55 లక్షల వ్యయంతో 20 నూతన కంప్యూటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగ పరచుకొని ఆంగ్ల బాషపై ప్రవీణ్యాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ తో పాటు డైరక్టర్ (ఆపరేషన్స్) - పా ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరక్టర్(పి-పి) జి.వేంకటేశ్వరరెడ్డి,డైరక్టర్(ఈ-ఎం)డి.సత్యనారాయణరావు, జిఎం(సిడిఎన్) ఎస్డిఎం. సుభాని, జిఎం(సెక్యూరిటీ)/జిఎం(పర్సనల్) ఐఆర్ - పిఎం బిఆర్.ధీక్షితులు, జిఎం(ఎడ్యుకేషన్) బెనెడిట్టనికోలస్, జిఎం(సివిల్) టి.సూర్యానారాయణ, ఏజివఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, అధికారులు, ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శనివారం మహబూబాద్ జిల్లా హాస్పటల్స్ బంద్ పిలుపునిచ్చిన ఐక్య సంఘాలకు మద్దతు తెలిపిన

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బానోత్ నెహ్రూ రాథోడ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): కలకత్తాలో ఒక మహిళ డాక్టర్ను అత్యాచారం చేసి చంపి వేసిన కారణంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ న్యూఢిల్లీ వారి పిలుపు మేరకు మహబూబాబాద్ లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆస్పత్రులు 17 తారీకు ఉదయం 6 గంటల నుండి 18 వ తారీకు ఉదయం 6 గంటల వరకు గోపి మరియు సాధారణ ఆపరేషన్లు నిలిపివేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు బానోత్ నెహ్రూ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మహబూబాబాద్ జిల్లా ప్రజలు వారికి జరిగే అసౌకర్యాన్ని చింతిస్తూ సహకరించగలరని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాద్ జిల్లా వారు తెలియజేయడమైనది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బానోత్ నెహ్రూ రాథోడ్, జిల్లా కార్యదర్శి డాక్టర్ సీసం సురేందర్ తెలియజేశారు.

## ఎస్సై గుండ్రాతి సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజం స్టేట్ బ్యూరో శ్రీనివాస్ నాయక్




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): నరసింహులపేట మండలం నుండి బదిలీపై వచ్చిన కురవి ఎస్సై గుండ్రాతి సతీష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజం న్యూస్ స్టేట్ బ్యూరో గుగులోత్ శ్రీనివాస్ నాయక్, ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్. ఎస్సై సతీష్ నరసింహాలపేటలో బీద ప్రజల పక్షాన నిలబడి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపట్టి శభాష్ అనిపించుకున్న ఎస్సై సతీష్ బీదల పక్షాన ఉండి ఆపదలో తన వద్దకు వచ్చిన ప్రజలకు న్యాయం చేస్తూ ప్రజా మన్ననలను పొందాలని నిజం స్టేట్ బ్యూరో, శ్రీనివాస్ నాయక్ అన్నారు. నరసింహులపేటలో వర్షాకాలంలో రోడ్డు కొట్టుకుపోయి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతుండగా గమనించి తన సొంత ఖర్చుతో తన సిబ్బందితో రోడ్డును బాగుచేయించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడటం జరిగిందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఎస్సై సతీష్ జిల్లాలోని వీరభద్ర స్వామి పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన కురవి మండలంలో కూడా ప్రజలకు తమ అండదండలు అందించి మంచి అధికారిగా గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

## ఎంప్లాయిస్ పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టం వెబ్ సైట్ ను ప్రారంభించిన

### సింగరేణి చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ ఎం బలరాం, ఐఆర్ఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఎంప్లాయిస్ పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టం వెబ్ సైట్ ను సింగరేణి చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ప్రారంభించారు ఇందులో సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్లో పద్ధతిలో పెట్టడం జరిగింది ఇందులో సి ఎం పి ఎఫ్, పే స్లిప్స్, ఫ్యామిలీ డీటెయిల్స్, ఆసుపత్రి వివరాలు ఇందులో పొందుపరచడం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి చైర్మన్ బలరాం కు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ వీరస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ రమణమూర్తి, సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఫర్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాములు, ఆఫీస్ బేరర్ ఎస్.కె హుమాయున్, ఎస్ నాగేశ్వరరావు, సంతబోయిన శ్రీనివాస్, మరియు రామచందర్, ఈశ్వరయ్య, గుత్తుల శ్రీనివాస్, రాము, రామ్ చందర్, అనంతలక్ష్మి, డివి రమణ, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ మర్రి పోచయ్య ఆకస్మిక మృతి పై మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క దిగ్భ్రాంతి వ్యక్తం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ మర్రి పోచయ్య ఆకస్మిక మృతి పై మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె చరవాణి ద్వారా శుక్రవారం మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా తమ కుటుంబంతో అనుబంధం ఉండేదని, కౌన్సిలర్ గా వార్డు అభివృద్ధి కోసం తన వంతు చిత్తశుద్ధితో కృషి చేశారని, అందరితో కలుపుగోలుగా ఉండే మర్రి పోచయ్య మరణం తమను కలిచి వేసిందని ఈ మేరకు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మ శాంతి కొరకు భగవంతుని ప్రార్థించారు.

## అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ కి ఎన్నికైన మహబూబాద్ కళాశాల విద్యార్థులు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ హెచ్సీఏ అండర్ 16 పాఠశాలల మరియు కళాశాలల టోర్నమెంట్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపికైన మహబూబాబాద్ క్రికెట్ అండర్ 16 క్రీడాకారులు భామనపల్లె ధర్మచరణ్ రెడ్డి, వెల్ది చిన్మయి తేజ్, మామిండ్ల పల్లి తరుణ్. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ ఆధ్వర్యంలో నేటి నుంచి ఆగస్టు 16 నుండి జరుగుతున్న అండర్ 16 అంతర్ పాఠశాలల మరియు కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపికైన మానుకోట పట్టణానికి చెందిన భామనపల్లె ధర్మచరణ్ రెడ్డి, వెల్ది చిన్మయి తేజ్, మామిండ్లపల్లి తరుణ్ ఎంపికైనట్టు మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి.అజయ్ సారథి రెడ్డి తెలిపారు. మానుకోట నుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు ద్వారా శిక్షణ పొంది ఎంపిక అవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు, హైదరాబాద్ లో జరిగే అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపికైన వారు టోర్నమెంట్ లో అద్భుతమైన ప్రదర్శన కనబరచాలని, రానున్న రోజుల్లో మానుకోట ప్రాంతం నుంచి ఎంతోమంది క్రికెట్ క్రీడాకారులు తమ యొక్క ప్రతిభను మెరుగుపరచుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. మానుకోట పట్టణానికి చెందిన ఎంపికైన క్రీడాకారులు ధర్మచరన్ రెడ్డి, చిన్మయి తేజ్, తరుణ్ హైదరాబాదులో జరుగుతున్న టోర్నమెంట్ లో అద్భుత ప్రతిభ కనబరిచి రానున్న రోజుల్లో రంజీ ఐపీఎల్ భారతదేశానికి కూడా ప్రాతినిధ్యం వహించేలా మంచిగా ఆడి మానుకోటకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీరు ఎంపిక పట్ల మహబూబాద్ క్రికెటర్ అసోసియేషన్ కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్ కుమార్, మెంబర్ అయిలి సంతోష్ సంతోషం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.





## అంగన్ వాడిలకు కనీస వేతనం 21 వేలు పెంచాలని డిమాండ్ చేసిన

### తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారథి రెడ్డి, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం జిల్లా సమితి సమావేశం చిర్ర లక్ష్మీనరసమ్మ అధ్యక్షతన శుక్రవారం వీరభవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారధి రెడ్డి, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి లు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 21 వేల రూపాయలు వరకు పెంచాలని డిమాండ్ చేశారు చాలీచాలని జీతాలతో అంగన్వాడీలు ఆయాలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలు పెంచాల్సిన అవసరం ఉన్నది, అంగన్వాడీల సేవలు ప్రభుత్వాలు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నాయన్నారు కానీ వేతనాలు మాత్రం పెంచడం లేదని, రిటైర్డ్ బెనిఫిట్స్ కూడా పెంచాలన్నారు. గ్యాస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి, అంగన్వాడీ కేంద్రాల భవనాల కిరాయి బిల్లులు విడుదల చేయాలని కోరారు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క అంగన్వాడీల సమస్యలన్నింటిని పరిష్కరించాలని కోరారు, అంగన్వాడీ ఇలా హక్కుల కోసం ఏఐటీయూసీ ఆందోళన నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడి టీచర్లు చిర్రలక్ష్మీనరసమ్మ, కీసర సౌమ్యశ్రీ, ఎండి మహముద, పెరుగు వరలక్ష్మి, బాదావత్ పద్మ, ఎండి రజియా, పెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి ఒక న్యాయం ప్రతిపక్ష పార్టీకి ఒక న్యాయమా!!

### దిష్టిబొమ్మ దహనంలో పోలీసులు ఏకపక్ష నిర్ణయం!! టిఆర్ఎస్ పార్టీ ఆరోపణ!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఇటీవల అసెంబ్లీ మహిళ శాసన సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, మహిళలను అగౌరవపరుస్తూ, కించపరిచినట్లు మాట్లాడిన రేవంత్ రెడ్డి, అందుకు నిరసనగా, రాష్ట్ర బి,ఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పే విధంగా నిరసన కార్యక్రమాలు చేయమనీ,తెలంగాణ రాష్ట్ర బి,ఆర్,ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ నుండి పిలుపునివ్వడం జరిగింది, దానికి అనుగుణంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నందు అప్పట్లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమం చేయాలని వనపర్తి జిల్లా పార్టీ తరఫున కార్యక్రమం తలపెట్టడం జరిగిందని ఆ రోజున ఆ సందర్భం లో వనపర్తి పట్టణ పోలీసులు వనపర్తి రూరల్ పోలీసులు వనపర్తి పట్టణ పోలీసులు మేము చేస్తున్న నిరసన కార్యక్రమం దగ్గరకు పోలీసులు వచ్చి దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమానికి అనుమతి లేదు, మాకు పైనుంచి ఆదేశాలు రావడం జరిగింది, దిష్టిబొమ్మ దానం కార్యక్రమం చేయొద్దనీ పోలీసులు అడ్డుకున్నారని భారత రాష్ట్ర సమితి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆరోపించారు, రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా శాసనసభ్యులను కించపరిచినట్లు మాట్లాడినందుకుసామా రస్యంగా నిరసన చేస్తూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు దిష్టిబొమ్మ కార్యక్రమాన్ని చేస్తాము మాకు అవకాశం ఇవ్వమని అడిగినా కూడా ఎన్నిసార్లు బ్రతిమాలాం కానీ పోలీసులు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఆ సమయంలో ఎలాగైనా సరే పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమాన్ని పోలీసులకు తెలియకుండా అంబేద్కర్ చౌరస్తాలో కొంత మంది పార్టీ కార్యకర్తలు వెళ్లి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని ఆయన అన్నారు, కానీ శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయాలని పిలుపు ఇచ్చిన వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలోని అందరు చూస్తుండగా టిఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను కాల్చడం రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అవమానమని గంధం పరంజ్యోతి అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో భారత దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం విడ్డూరంగా ఉందని ఆ కార్యక్రమాన్ని పోలీసులు చూస్తూ వారికి అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందని పోలీసులు ఎవరికైనా పోలీసులే, అధికార పార్టీకి ఒక లెక్క ప్రతిపక్ష పార్టీకి ఓ విధంగా పార్టీకి ఒక లెక్క ఉంటుందా! ప్రజలు గమనించాలని గంధం పరంజ్యోతి విజ్ఞప్తి చేశారు!అధికారంలో ఉన్న ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేసినప్పుడు ప్రజలకు తెలియజేయుటకు విభిన్న కార్యక్రమాలు ప్రతిపక్ష పార్టీలు పార్టీలు చేస్తుంటాయని అలాంటి సందర్భంలో పోలీసులు నిష్పక్షపాతంగా అందరికీ సమ న్యాయం చేయాలని చట్టం ఒకరికి ఒక విధంగా మరొక విధంగా ఉండాలని ఆయన అన్నారు, ఇప్పటికైనా పోలీసులు అందరికీ ఒకే విధంగా న్యాయం చేయాలనీ పోలీసు అధికారులను ఆయన కోరారు, పార్టీలు మారినంత మాత్రాన ప్రభుత్వ మారినంత మాత్రాన పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా పనిచేయాలని అప్పుడే పోలీసు వ్యవస్థ పట్ల నమ్మకం వస్తుందని గంధం పరంజ్యోతి ఈ సందర్భంగా అన్నారు,

## ఘనంగా బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన వీరుడు, భావితరాలకు తెలిసే విధంగా పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో లిఖించాలి - గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజును సెలువుదినంగా ప్రకటించాలి- రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి
- భావితరాలకు తెలిసే విధంగా పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో లిఖించాలి - సమ్మయ్య గౌడ్
- హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి - జిల్లా అధ్యక్షులు యామగాని



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో కేజీకేఎస్ మండల కమిటీ అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య, కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల సందర్భంగా మండలంలోని ప్రభుత్వ సెకండరీ పాఠశాల ఆవరణలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మరియు రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు యామగాని వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి గోపి, యామగాని లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు పొందుతున్న హక్కులన్నీ అమలవుతున్న జీవోలన్నీ కల్లుగీత కార్మిక రంగంలో నాటి నైజాం కాలం నుండి నేటి వరకు ఈగీత వృత్తిలో అమరులు నిర్వహించిన పోరాటాల ఫలితమే తెలంగాణ ప్రాంతంలో దొరలు భూస్వాములు జమీందారుల ఆగడాలకు వ్యతిరేకంగా గీత వృత్తిలో గీసే వాడికే చెట్టు కావాలని హర్రాజు కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని అన్నారు. దుర్మార్గమైన మైపూజ విధానం రద్దు కావాలని సొసైటీలలో టిఎఫ్టి లలో గీత కార్మికులు స్వేచ్ఛగా వృత్తి కొనసాగించుకునే వాతావరణం ఏర్పడాలని కార్మిక సంఘం ఆధ్వర్యంలో 1955 నుండి అనేక ఉద్యమాలు పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసిన ఫలితమే కల్లుగీత కార్మికుల చేతులలో వృత్తి ఉన్నదని ఎక్సైషియోను ఐదు లక్షలకు సాధించుకున్నామని కొన్ని గ్రామాలకు భూమి కూడా సాధించుకున్నామని, పెద్దలు బొమ్మగోని బిక్షం, తొట్ల మలుసూరు, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య అనేకమంది అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులను రాజకీయాల కతీతంగా సమీకరించి పోరాడుతుందని, ఈ పోరాటాలలో మహబూబాబాద్ ప్రాంతం అగ్రభాగాన నిలబడిందని కార్యదర్శి వివరించారు. ఎక్సైజ్ అధికారుల ఆగడాలను లంచగొండితనాన్ని ఎదిరించి నిలబడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అని ఈ సంఘంలో అమరజీవి బొలగాని పుల్లయ్య గండు ఐలయ్య పెరుమాండ్ల జగన్నాథం లాంటి అమరులు అనేకమంది ఉన్నారని కొనియాడారు. మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ కేజీకేఎస్, రాష్ట్రవ్యాప్తంగా గౌడ్ అన్నలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో ఎంతో కృషి చేసిందని తెలంగాణ రాష్ట్రంలోని గీత కార్మికులకు వెన్నంటి ఉండి ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలను గాని ప్రయోజనాలను గీత అన్నలు ఆత్మగౌరవంతో బతికేలా ముందుండి మీ కొరకు పోరాడుతుందని ప్రభుత్వాన్ని నిలదీస్తుందని సమ్మయ్య గౌడ్ అన్నారు. అలాగే ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎక్స్గ్రేషియోను 10 లక్షల రూపాయలకు పెంచాలని అన్ని జిల్లా కేంద్రాల్లో నీరా ప్రాజెక్టును నెలకొల్పాలని, చెట్ల పెంపకానికి సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని కొని ఇవ్వాలని తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి శాస్త్రీయ పద్ధతిలో కల్లుగీతను అభివృద్ధి చేసి నూతనతరం ఈ వృత్తిలో కొనసాగే విధంగా చర్యలు చేపట్టుటకు గీత కార్మికుల సంక్షేమం సామాజిక భద్రత ఆర్థిక భరోసా ఇచ్చుటకు వెంటనే 5,000 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని వారన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగిన కల్లుగీత కార్మికులందరికీ తక్షణం సేఫ్టీ కిట్లను అందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో గౌడ కళ్ళు గీతలు భారీ ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు వృత్తి ఉపాధితో పాటు భవిష్యత్ తరాలను పిల్లలను ఉన్నతమైన చదువులు చదివించే విధంగా ఆలోచించాలని చిన్న మధ్య తరహా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయుటకు ప్రయత్నించాలని ప్రభుత్వపరంగా వచ్చు అన్ని సౌకర్యాలను పొందుటకు కృషి గీతా కార్మికులు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం కోసం కేసముద్రం మండలంలో గాని మహబూబాబాద్ జిల్లాలో అందుబాటులో ఉంటూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సొసైటీల అధ్యక్షులు బండారి శంకరయ్య, ఓరుగంటి వెంకన్న, మేడ ఉప్పలయ్య, బొమ్మగాని ఎల్లయ్య, పుట్ట ప్రభాకర్, బుర్ర కుమారస్వామి, ముత్తిలింగం, గంధసిరి శ్రీనివాస్, రాంపెల్లి వెంకన్న, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.







## చిన్నగూడూరు వాసికి కఠిన సేవా పతకం...





చిన్నగూడూరు,(గౌతమ్ న్యూస్): చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి సంతోష్ కుమార్ కు పోలీస్ శాఖలో కఠిన సేవా పతకం లభించింది. కొత్తగూడెం 6వ బెటాలియన్ కు చెందిన సంతోష్ కుమార్ వరంగల్ జిల్లా మామునూర్ 4వ బెటాలియన్ ఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. 2024 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠిన సేవా పతకానికి ఎంపికయ్యాడు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా కఠిన సేవా పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జూనియర్ డాక్టర్ల రక్షణకు కఠిన చట్టాలు అమలు చేయాలి



హనుమకొండ(గౌతమ్ న్యూస్): కోల్కత్తాలో ఆర్జే మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలి పై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాకతీయ మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్స్ అన్నారు. జూనియర్ డాక్టర్ల రక్షణకు కఠిన చట్టాలు అమలు చేయాలని నినాదించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## హనుమకొండలో ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



హనుమకొండ(గౌతమ్ న్యూస్): కలకత్తాలో మెడికల్ విద్యార్థిని అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అంబేద్కర్ సెంటర్ వద్ద ఏపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కే యూ రిజిస్టర్ మల్లారెడ్డి పై విచారణ జరిపించాలి



### ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్

హనుమకొండ (గౌతమ్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజిస్ట్రార్ మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ గా అక్రమంగా నియమింపబడ్డారని అన్నారు. ప్రభుత్వం వీసీ ద్వారా విచారణకు ఆదేశించింది. కాగా దీనిపై విచారణ అత్యంత పారదర్శకంగా జరపాలని హెచ్చరించారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ



చెన్నారావుపేట (గౌతమ్ న్యూస్): దళిత, బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవం గోడ పత్రిక ను చెన్నారావు పేట మండల కేంద్రం లో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ నెల 18 నుండి 25 వరకు జిల్లా వ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ జయంతి ఎస్సి, ఎస్టీ, మైనారిటీలను కలుపుకొని నివాళులు అర్పించాలన్నారు. బహుజన కులాలు ఐకమత్యంగా ఉద్యమిస్తే రాజ్యాధికారం సాధ్యమని చాటి చెప్పిన వీరుడన్నారు. 17 వ శతాబ్దం లోనే పోరు విత్తనాలు చల్లిన బహుజన సింహం సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఆగష్టు 18 న ఆ వీరుని జయంతి సందర్భంగా శ్రామిక కులాకు స్ఫూర్తి నిచ్చే విదంగా నివాళులు అర్పించాలని వివరించారు. ఈ నెల 25 న నర్సంపేట పట్టణం లోని పాపన్న సెంటర్ లోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. డివిజన్ లోని 6 మండలాలకు చెందిన గీత కార్మికులు, గౌడ ఆఫిషల్స్, ప్రొపషనల్స్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, కొండాపురం బాలరాజు గౌడ్, బాలాగోని సురేష్ గౌడ్, ముత్యం నర్సింహులు గౌడ్, ఏవి బాలేషం గౌడ్, పశ్చిమడ్ల స్వామి గౌడ్, మంద రామారావు గౌడ్, కొండగొని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ హైదరాబాదీ ఉద్యోగులకు చంద్రబాబు మరో గుడ్ న్యూస్..!



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు అందుతున్నాయి. ఇదే క్రమంలో రాజధాని అమరావతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. గతంలో అమరావతిలో రాజధాని ప్రకటన తర్వాత హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చి పనిచేసేందుకు ముందుకొచ్చిన ఉద్యోగులకు సీఎం చంద్రబాబు పలు ఆఫర్లు ఇచ్చారు. వాటిలో ఒకదాన్ని ఇప్పుడు మరో ఏడాది పాటు పొడిగించేందుకు వీలుగా ప్రకటన చేశారు. హైదరాబాద్ నుంచి ఏపీ రాజధాని అమరావతికి వచ్చి పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పటి నుంచో ఉచిత వసతి సదుపాయాన్ని కల్పిస్తోంది. దీన్ని ఇప్పుడు రాజధానిలో ఉన్న అవసరాల నేపథ్యంలో మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి పరిధిలోకి వచ్చే ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పనిచేస్తున్న హైదరాబాదీ ఉద్యోగులకు ఇది వర్తించనుంది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంతో పాటు అసెంబ్లీ, రాజ్ భవన్, హెచ్ వోడీ కార్యాలయాల్లో పనిచేస్తున్న హైదరాబాద్ ఉద్యోగులకు ఈ ఉచిత వసతి సదుపాయం మరో ఏడాది పాటు కొనసాగబోతోంది. ప్రభుత్వం తాజా ఉత్తర్వుల ప్రకారం 2024 జూన్ 27 నుంచి 2025 జూన్ 26 వరకూ ఈ సదుపాయం కొనసాగబోతోంది. దీంతో ఆయా ఉద్యోగులు ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చి పనిచేస్తున్న ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పనిదినాలను కూడా ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది.

# ధరణిలో జరిగిన లోపాలు కొత్త చట్టంలో పునరావృతం కాకూడదు

### రైతుసంఘాల జిల్లా నేతలు చంద్ర, ముత్యాల,ఏపూరి,అన్నవరపు,కనగాల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం ఆద్వర్యంలో ఈ రోజు శేషగిరి భవన్ లో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా నేతలు ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం,అన్నవరపు సత్యనారాయణ,కనగాల అనంతరాములు,పూక్లా నాయక్ లు మాట్లాడుతూ గతంలో 2020 లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కొత్త రెవిన్యూ బిల్లు లో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టంగా రాష్ట్ర రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపొందించాలని నేతలు అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్రంగా భూములన్నీ రీ సర్వే చేసి రైతుల భూములన్నింటినీ రికార్డుల్లోకి ఎక్కించాలని, గతంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం దాదాపు తొమ్మిదిన్నర లక్షల మంది రైతులు దరఖాస్తులు చేసి ఉన్నారని అలాగే ఎవరైనా అప్పుడు చేసుకో లేకపోతే మరల వారికి సాదా బై నామాపై భూముల క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని అదేవిధంగాభూమి సాగు చేసుకున్నటువంటి పేద చిన్నసన్నకారు రైతుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించి వారందరికీ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అదే విధంగా ఏజెన్సీలో పోడు సాగు చేసుకుంటున్నటువంటి వేలాది మంది రైతులకు ఇంకా పట్టాల మంజూరు కాలేదని తక్షణమే వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని, జంగు సిపాయిలు భూములు భూదాన్ భూములు దేవాదాయ శాఖ భూములు తరతరాలుగా సాగు చేసుకుంటున్న టువంటి నిరుపేద రైతులకు వారి పేర్లు రెవెన్యూ రికార్డుల లో ఎక్కించి పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా చట్టంలో రూప కల్పన చేయాలని, అదేవిధంగా గ్రామాల్లో ఆబాదీ గ్రామ కంఠం భూములన్ని ఎవరి ఆధీనంలో ఉంటే వారికి రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లు ఎక్కించి వారికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు, ప్రతి రైతుకు ప్రతి కమతానికి భూదార్ కార్డులు మంజూరు చేసి వారికి వ్యవసాయ రుణాలు సులభంగా మంజూరయ్యేలా కొత్త రెవెన్యూ చట్టంలో మార్పులు చేయాలని వారు కోరారు,ఈ సమావేశంలో రైతు సంఘాల నేతలు సలిగంటి శ్రీనివాస్ చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమరి హనుమంతరావు, కమటం సురేష్,పద్దం విజయలక్ష్మి,వాడే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వనపర్తిలో మాజీ మంత్రి కేటీ రామారావు దిష్టిబొమ్మ దగ్ధం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం దగ్ధం చేశారు, వనపర్తి పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కేటీ రామారావు దిష్టిబొమ్మను దగ్ధం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ సొంత చెల్లెలికి క్యాబినెట్లో స్థానం కల్పిస్తానంటే ఓర్వలేని కేటీఆర్ గత పది సంవత్సరాల పరిపాలనలో మహిళలకు ఒక్క సంక్షేమ పథకం కూడా ఇవ్వలేని బిఆర్ఎస్ పార్టీ కేటీ రామారావు అహంకార పూరిత పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన ఇప్పటికీ మీ అహంకార బుద్ధి మారలేదు దేశంలో మహిళల పట్ల సంస్కారం సభ్యత లేని పార్టీ వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే అది బిఆర్ఎస్ పార్టీలో మాత్రమే వెతికితే నీచమైన పార్టీ బిఆర్ఎస్ అని మరియు ఆ పార్టీలో పనిచేస్తున్న అధినాయకత్వం నుంచి కార్యకర్త వరకు స్త్రీల పట్ల గౌరవం ఉండదు ఎందుకంటే మహిళల్లో ఉంటే మొదటి క్యాబినెట్లో మహిళలకు మంత్రులుగా అవకాశం కల్పించలేదు రెండో క్యాబినెట్ లో ప్రతిపక్షాలు గగోలు పెడుతున్నాయని అవకాశం కల్పించారు మరియు మహిళా కమిషన్ అనే విషయాన్ని మర్చిపోయారని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు భారీ మెజార్టీ ఇచ్చారు ఓట్లు వేసి గెలిపించడం జరిగింది. వారి మీద కక్షపెంచుకొని ద్వేషం పెంచుకున్న కేటీఆర్ మహిళల పట్ల అసభ్యకరమైనటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. అంటే మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తుంటే చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక ఒక్కొక్కరికి ఒక్కో ఫ్రీ బస్ ఇయ్యండి బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్స్ చేసుకుంటారు అని కారు కూతలు కుయ్యడం జరిగిందని ఆరోపించారు, కేటీఆర్ ఖబర్దార్ నీకు తెలంగాణ రాష్ట్రంలో మహిళా లోకం పై మరొకసారి మాట్లాడితే చీపుర్లు తిరిగేసి కొడతారు తెలంగాణ రాష్ట్రం మొత్తం మహిళా లోకం తరిమి తరిమి కొడతారు కాబట్టి మరొకసారి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిడ్డ నీవు నీ నాయకులు తెలంగాణ రాష్ట్రంలోనే తిరగలేరన్న సంగతి గుర్తు పెట్టుకోవాలని సూచించారు , ఈ విషయం పట్ల మహిళా లోకం హెచ్చరిస్తుంది ఖబర్దార్ కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ విభూతి నారాయణ లక్ష్మీ రవి యాదవ్ సుమిత్ర యాదగిరి జయసుధ మధు గౌడ్ భువనేశ్వరి శ్యామ్ వినోద్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్ రాజసింహారెడ్డి చుక్క రాజు బొలమోని నరసింహ నరేష్ సాగర్ ఈశ్వర్ గౌడ్ రఘు యాదవ్ ఆర్ బి రవి సాగర్ నరేందర్ అయుబ్ ఖాన్ ఎండి వసీం ఎండి ఇర్ఫాన్ ఎండి సమీర్ ఎండి అస్లాం ఫజల్ జాంగిర్ ఆరిఫ్ భాష బోయ మురళి వి మోహన్ ఆర్ టి కిరణ్ మోహన్ రాజ్ జక్కుల మహేష్ సుగురు భాస్కర్ బోయ నరసింహ చిన్న రాములు భూపేష్ చిన్న రాజేష్ మన్యం రాజు కొమ్ము గౌతం పి వెంకటేష్ గంధం మహేష్ గోర్ల అనిల్ శివ గౌడ్ శివ సాగర్ కుమార్ ఎల్లపు కుమార్ కొత్త శ్రీనివాసులు చిన్నగుంటపల్లి కొమ్ము రాములు పానుగంటి కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు,



## మహిళలపై అనుచిత వ్యాఖ్యల చేసిన కేటీఆర్, దిష్టిబొమ్మ దహనం చేసిన మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఘణపురపు అంజయ్య

### ఖబర్దార్ కేటీఆర్, నువ్వు ఇలా ఉన్నావ్ కాబట్టే మహిళలు నిన్ను ఓడించారు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో నెహ్రూ సెంటర్ నందు జరిగిన శవ యాత్రలో మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం బడుగు, బలహీన, వర్గాల మహిళాలే ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలపై చిత్తుచిద్ది ఉంది కాబట్టే ఉచిత మహిళా బస్ రవాణా సౌకర్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఉచిత బస్ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చదువుకుకావచ్చు, ఉపాధి కోసం ఇతర పట్టణ ప్రాంతాలలో పోయ్ వారి యొక్క జీవన పరిణామాన్ని పెంపొందించుకుంటూ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇటువంటి మహిళలపై కండకవరంతో మంది సొమ్ము తిన్న కేటీఆర్ సిగ్గు సేరం లేకుండా మహిళలపై చేసినా అనుచిత వ్యాఖ్యలు వెంటనే క్షమాపణ చెప్పాలి లేదంటే తెలంగాణా రాష్ట్రంలో ఉన్న మహిళలే నీకు సరైన బుద్ధి చెప్తారు. మహిళలు అంటే నికు గౌరవం లేదు, కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ మీటింగ్ లో ఏవైతే 6 గ్యారెంటీ పథకాలు హామీ ఇచ్చిందో వాటన్నిటినీ, తుచ తప్పకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తుంది కాబట్టి నీకు మతిభ్రమించిపోయింది, అందుకే నీవు ఇష్టం ఉన్నట్టు మాట్లాడుతున్నావు అని మాట్లాడడం జరిగింది. సుమారు 500 మందితో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి, చెన్నూరు విజయ లక్ష్మి, ఏ.బ్లాక్ ప్రెసిడెంట్, విజయలక్ష్మి, లక్ష్మి వార్డ్ కౌన్సిలర్లు, విజయలక్ష్మి, హరిసింఘ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సురేష్ నాయుడు, ఎడ్ల రమేష్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎన్ఎస్యూఐ మాజీ అధ్యక్షులు రియాజ్ సిరిపురం వీరన్న టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు, బండారు చిరంజీవి, బొల్లు రాజు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రవి, ఎస్టీ సెల్ మాజీ



అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ జమిల్, జాకీర్, యూత్ వింగ్ నాయకులు, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, ఓబీసీ, సెల్, మైనార్టీ, సెల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రశాంతమైన వాతావరణం కనిపించాలి

### ప్రాధమిక (బేసిక్ ) పోలీసింగ్ కు ప్రాధాన్యతనివ్వండి

### ప్రజల భద్రతతో పాటు మన భద్రత కూడా చాలా ముఖ్యం

### జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ అర్బన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజీపీ కి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ లొ సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లొ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెండింగ్ కేసులను త్వరతగతిలొ పూర్తి చేయాలి, కన్విక్షన్ రేట్ ను పెంచాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 5 ఎస్ అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను, ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని, పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీపై.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్




**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఆయన చిరాకులో ఉన్నట్టు అర్థమవుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం చెప్పేవరకు భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని తమకు తెలియదని సెటైర్లు వేశారు. కొడంగల్‌లో అయినా, వేరే ఏ ఊర్లోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందని చెబితే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దీనిపై మీడియా చర్చకు రావాలన్నారు. "మీరూ (సీఎం రేవంత్) చేసిన రుణమాఫీ నిజమైతే.. నీ నియోజకవర్గానికే మీడియాతో కలిసి వెళ్దాం. ఒక్క రైతు వేదికలో వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పిన నేను రాజకీయాలను వదిలేస్తా. సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నా. సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్‌బాల్ ఆడుతారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా మొత్తం సంపూర్ణంగా రుణమాఫీ చేశామని చెబితే అది సంపూర్ణంగా దిగజారటమే. రుణమాఫీ పచ్చి మోసం, పచ్చి దగా. రైతులను మోసం చేసినందుకు సీఎం పై చీటింగ్ కేసు పెట్టాలె. రేవంత్ రెడ్డి పిచ్చి, పిచ్చి మాటలు మానేయాలి. నువ్వు రైతుల దగ్గరకు పోతే వాళ్లు నీతో చెడుగుడు ఆడుతారు. ఇంత దిగజారుడు ముఖ్యమంత్రి, దివాళా తీసిన ముఖ్యమంత్రిని ఎక్కడ చూడలేదు" అని కేటీఆర్ అన్నారు. రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ వ్యవహారంలో రైతులను మోసం చేసినందుకు రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలన్నారు. సీఎం మాటలు చూస్తే మానసిక పరిస్థితి మీద అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమైనా కుటుంబ సభ్యులు ఆయన్ను సరిగ్గా చూసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాటి మాటికి ఢిల్లీ వెళ్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటి వరకు 19 సార్లు సీఎం ఢిల్లీ వెళ్లారని, తనకు తెలిసి ఇదో రికార్డ్ అని అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ఇన్నిసార్లు ఢిల్లీ పోయినట్టు లేదన్నారు. పాపం సీఎం రేవంత్ ఇంకెన్నిసార్లు వెళ్లాలో అని కేటీఆర్ సెటైర్ వేశారు. ప్రభుత్వ టీచర్లను పట్టుకుని సీఎం స్థాయి వ్యక్తి ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లు అని మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

## రాజ్యాంగ పదవిలో ఉండీ ఆర్థిక వ్యవస్థ నాశనానికి ప్రయత్నం..

### రాహుల్ గాంధీని ఉద్దేశించేనా..



**న్యూఢిల్లీ,:** భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసేందుకు "రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి" ప్రయత్నిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికపై రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యల గురించే ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ మాధబి పూరి బుచ్‌ని లక్ష్యంగా చేసుకుని ఇటీవల హిండెన్‌బర్గ్ ఓ రిపోర్టుని విడుదల చేసింది. ఆమెకు అదానీ గ్రూపులో షేర్స్ ఉన్నాయని ఆరోపించింది.అయితే, ఈ ఆరోపణల్ని సదరు కంపెనీ తిప్పికొట్టింది. బీజేపీ నేతలు కూడా ఈ రిపోర్టును కొట్టిపారేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేందుకు కొందరు విదేశీ శక్తులతో చేతులు కలిపి పనిచేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. శుక్రవారం నేషనల్ లా యూనివర్శిటీ (ఎన్ఎల్‌యు)లో న్యాయ విద్యార్థులను ఉద్దేశించి ధన్‌ఖర్ మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి ఒక కథనాన్ని తీసుకువచ్చారని దీని గురించి తాను చాలా ఆందోళన చెందుతున్నానని అన్నారు. "గత వారంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి బాగా ప్రచారం పొందిన మీడియాలో ప్రకటించినప్పుడు నేను చాలా ఆందోళన చెందాను. మన ఆర్థిక వ్యవస్థ నాశనం చేసే కథనానికి మద్దతు ఇస్తూ, సుప్రీంకోర్టు సుమోటోగా విచారించాలని అభ్యర్థించిన సమయంలో నేను చాలా ఆందోళన చెందాను" అని ధన్‌ఖర్ అన్నారు. దేశ శ్రేయస్సు కంటే పక్షపాతం మరియు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే శక్తులను తుదముట్టించాలని ఆయన యువతను కోరారు. మన దేశం కంటే పక్షపాత్రం, స్వప్రయోజనాలు ఎక్కువగా భావించే శక్తుల్ని తిప్పికొట్టాలని సూచించారు. గతంలో హిండెన్ బర్గ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని రాహుల్ గాంధీ కోరాడు. రాహుల్ గాంధీ పేరుని తీయకుండా ధన్‌ఖర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తోంది.


### ఏపీ సీఎంతో టాటా గ్రూప్ ఛైర్మన్ భేటీ..

## పెట్టుబడులపై కీలక నిర్ణయం..



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ ఛైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో-ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ,:** జమ్మూకాశ్మీర్ కి సంబంధించి తొలిసారి ఎన్నికలు జరుగనున్నాయి. తాజాగా ఎన్నికలకు సంబంధించి చీఫ్ ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ ని విడుదల చేశారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్మూ కాశ్మీర్ లో తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు దశల్లో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 01న జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో అక్టోబర్ 01న ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్టోబర్ 04న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు విడుదల చేయనున్నారు. ఒకే విడుతలో హర్యానాలో ఎన్నికలు నిర్వహించడం గమనార్హం. కానీ జమ్మూ కాశ్మీర్ లో మాత్రం మూడు విడుతల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

# సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తయింది. సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజలు ఆశించినట్టుగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నది. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నది. అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, పేదలకు పింఛను పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన నిర్వహణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతీరోజు అధికారులతో సమీక్షలు జరుపుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నారు. మద్యం, మట్టి, మైనింగ్, ఇసుక ఇలా ప్రకృతి సంపదనంతా దోచేసుకున్న వైసీపీ నేతల అక్రమాలను సాక్ష్యాధారాలతో వెలుగులోకి తీసుకొస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి నిత్యం కృషి చేస్తున్నారు. సంపద సృష్టి, ఉపాధి కల్పనకు దోహదపడేలా పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నారు. తద్వారా నైపుణ్య యువతకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుండడంతో త్వరితగతిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చే ఏర్పాట్లు చేయడంలో సఫలీకృతం అయ్యారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడే ఏర్పాట్లు చేశారు. అన్న క్యాంటీన్లు తిరిగి




తెరుచుకునేలా ఆదేశాలు జారీ చేశారు. పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు అందించడంతో పాటు, ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రూ.1,29,972 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, బడ్జెట్‌లో నీటిపారుదలకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. జలవనరుల శాఖకు రూ.13,308 కోట్లు, సంక్షేమానికి రూ.15,140 కోట్లు కేటాయించి తమ ప్రభుత్వ లక్ష్యాన్ని చెప్పకనే చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పదేళ్లుగా అపరిష్కృతంగా ఉండిపోయిన విభజన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలోని నాయకులు, అధికారులు కుమ్మక్కై రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో, ప్రజలపై ఎంత ఆర్థిక భారాన్ని మోపారో గణాంకాలతో సహా శ్వేతపత్రాల రూపంలో ప్రజలు ముందు పెట్టింది కూటమి ప్రభుత్వం. వాటి ప్రకారం జగన్ పాలనలో అప్పులు, చెల్లింపుల భారం రూ.9,74,556 కోట్లు. వివిధ విభాగాలకు పెండింగ్ బకాయిలు రూ.1,35,224 కోట్లు. ఒక్క విశాఖలోనే 121 ఎకరాల విలువైన ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చింది రూ.1,914 కోట్లు. ఇలా వివిధ రకాలుగా జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం మొత్తం విలువ రూ.12,93,261 కోట్లు. విద్యుత్ రంగానికి జరిగిన నష్టం రూ.1.9 లక్షల కోట్లు. ఇదే సమయంలో గత ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన కోట్లాది రూపాయలను దారి మళ్లించిన వివరాలు కూడా బయటపెట్టారు. వాటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి రూ.5,500 కోట్లు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. వాటిలో పంచాయితీలకు సంబంధించినవే రూ.3,198 కోట్లు. మిగతా రూ.2,302 కోట్లు జిల్లా, మండల పరిషత్తులకు ఇచ్చినవి. పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో వివిధ పథకాల కింద రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో రూ.1,355 కోట్లు దారి మళ్లించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అమర్చేందుకు ఉద్దేశించిన జల్ జీవన్ మిషన్ పథకానికి నాబార్డు నుంచి రుణంగా తీసుకున్న రూ.700 కోట్లను జగన్ ప్రభుత్వం మళ్లించింది. 2023-24లో తీసుకున్న ఈ రుణానికి రాష్ట్ర వాటా సమకూర్చకుండా పక్కదారి పట్టించింది. లక్షకు పైగా జనాభా గల పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమృత్ పథకం 1.0, 2.0 కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,639.43 కోట్లలో రూ.840.67 కోట్లనే వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా రూ.798.76 కోట్లను దారి మళ్లించేసింది. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద ఇవ్వవలసిన రూ.574.71 కోట్లను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. ఒక్క సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచిపెట్టిన సొమ్ము అక్షరాలా రూ.403 కోట్లు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.2వేల కోట్లకు పైగా కమీషన్ల రూపంలో నొక్కేశారు. ఒక్క ఏపీ ఫైబర్ నెట్ సంస్థలోనే రూ.151 కోట్లకు ఎలాంటి బిల్లులు కనిపించడం లేదంటే వైసీపీ ప్రభుత్వ దోపిడీని అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే, మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించింది కూటమి ప్రభుత్వం. గంజాయి సాగుని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొనేలా చర్యలు చేపడుతున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధికి సైంధవుడిలా అడ్డుపడిన జగన్‌రెడ్డి అండ్ కో... అధికారం కోల్పోయినా కూడా ప్రజా తీర్పును గౌరవించకపోగా, ఇప్పటికీ కూటమి ప్రభుత్వాన్ని బలహీనపరిచే కార్యక్రమాలనే చేస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నిరంతర కృషికి అందరూ అండగా నిలబడాలి. జగన్ భ్రష్ట విధానాల కారణంగా అతలాకుతలమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే పనిలో అందరూ భాగస్వాములు కావాలి.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు ఈ ప్రజాస్వామ్య పరిమళం!



ఇటీవల తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్య పరిమళం తెలుగు సమాజాన్ని ఆహ్లాదపరిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి మీద బీఆర్ఎస్ నాయకులు చేసే అతిపెద్ద విమర్శ 'ఆయన పెద్దగా చదువుకోలేదు, ఆయనకు ఏం తెలియదు' అన్నది. కానీ ఆయన ప్రజాస్వామిక విలువలను, సమాజాన్ని బాగా చదివి ఆకళింపు చేసుకున్న, నిఖార్సైన విద్యాధికుడని ఈ అసెంబ్లీ సమావేశాలు నిరూపించాయి. 2004 నుంచి 2009 దాకా ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు మధ్య పోటాపోటీ వాతావరణాన్ని ప్రతిబింబించేది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఇద్దరికీ అవగాహన ఉండటంతో సుదీర్ఘ చర్చలు సాగేవి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అంశం కూడా ఆ చర్చల్లో ప్రధానపాత్ర అయ్యింది. ఇక 2009 తర్వాత ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నదే అతి ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రులు ఎందరు మారినా ప్రధాన అజెండా ప్రత్యేక తెలంగాణ అంశమే. ఈ అంశం నుంచే తిరుగులేని నాయకుడిగా ఎదిగిన కేసీఆర్ హయాంలో తెలంగాణలో పాలన ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతుందని ప్రజలు ఆశించారు. ఉద్యమంలోంచి పుట్టిన పార్టీకి నాయకుడిగా ఎదిగిన పెద్దమనిషి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతారని తెలంగాణ సమాజం భావించింది. కానీ 2014-2023 మధ్య తెలంగాణ అసెంబ్లీలో ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. "మీకేం తెల్వదు.... సోయి లేదా.... తెల్వకుండా మాట్లాడకు.... ఏయ్ నే చెప్తున్నాగా వినండి... నాకన్నా ఎక్కువ తెలుసా..." బహిరంగ సభల్లో మాట్లాడే ఈ భాష తెలంగాణ అసెంబ్లీలో 2014-2023 మధ్య తరచుగా వినిపించేది. ప్రతిపక్షం అంటే గౌరవం ఏ మాత్రం ఉండేది కాదు. వారికి బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్న భావనతో ఏకంగా సభలో ప్రతిపక్షమే లేకుండా చేయడానికి జరిగిన ప్రయత్నాలను చూశాం. సందర్భం ఏదైనా, సమస్య ఏదైనా ఇదొక్కటే ధోరణిగా కేసీఆర్ ముఖ్యమంత్రి హయాం నడిచిపోయింది. అసెంబ్లీలోనే అనుకుంటే పొరపాటుబీ సభ బయటకు వచ్చాక కూడా అదే ధోరణి! ఏ జర్నలిస్ట్‌కూ సభలో జరిగిన దాని గురించి అడిగే అవకాశమే లేదు. ఏదైనా సందర్భంలో జర్నలిస్ట్‌ల నుంచి ప్రశ్నలెదురైనా, "ఏంటయ్యా... ఏం ప్రశ్న అది... నీకు తలకాయ ఉందా? నువ్వు ఏ ఛానెల్లో పని చేస్తున్నావు... నాకు తెల్వదులే నువ్వు చెప్పు..." ఇలా అహంకారపూరిత సమాధానాలతో దాదాపు దశాబ్ద కాలం వెళ్లిపోయింది. తెలంగాణ సమాజ ఆకాంక్షలకు తగ్గట్టుగా 2023లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి అసెంబ్లీ సమావేశంలోనూ స్పష్టంగా కనిపించింది. ప్రతిపక్షం ఏ ప్రశ్న వేసినా ముఖ్యమంత్రి లేదా ఒకరిద్దరు ముఖ్యులు మాత్రమే అందరి తరఫున సమా ధానాలు చెప్పే ధోరణికి ఫుల్‌స్టాప్ పడింది. ప్రతి మంత్రిత్వశాఖ తరపున ఆయా మంత్రులే లేచి నిక్కచ్చిగా, స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో తమ ప్రభుత్వ వైఖరిని చెప్పగలిగే పరిస్థితి వచ్చింది. ఈ వ్యవహారం కన్నుల పండుగగా అనిపించింది. కేసీఆర్ కాలంలో జరిగిన దానికి పూర్తి భిన్నంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడ్డం కొందరికి ఆశ్చర్యం కూడా కలిగించింది. ఈ విషయంలో సీఎంతో పాటు శాసన సభ వ్యవహారాలను పర్యవేక్షించిన మంత్రి డి. శ్రీధర్‌బాబు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఇక ప్రభుత్వ విధానాలు, సమస్యలు, పరిష్కారాల విషయంలో అధికారపక్షంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వేచ్ఛగా మాట్లాడడం కొత్తగా తెలంగాణ అసెంబ్లీలో కనిపించిన దృశ్యం. ఎప్పుడూ రాజకీయ ప్రయోజనం కలిగించే పాపులర్ అంశాలే కాకుండా సమాజానికి అత్యవసరమైన విద్య, వైద్యం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చ జరగడం ఆరోగ్యకరమైన సంకేతం. విద్యా, ఉపాధి రంగాలపై కేవలం సుదీర్ఘ చర్చలకే పరిమితం కాకుండా బడ్జెట్ కేటాయింపుల విషయంలోనూ అదే అనుకూలత ప్రస్ఫుటంగా కనిపించింది. విద్య, వైద్యం, ఉపాధి మాత్రమే కాదుబీ తెలంగాణ సమాజానికి అవసరమైన ప్రతి రంగం మీద సావధానంగా, నిశితంగా, క్షుణ్ణంగా చర్చలు జరిగాయి. అంతకన్నా ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. అదేమిటంటే- ఈ చర్చల్లో ప్రధాన ప్రతిపక్షం భాగస్వామి అయింది అనడం కన్నా అయ్యేలా ప్రభుత్వం చూసుకుంది అని చెప్పొచ్చు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే ఏ ప్రశ్న వచ్చినా అధికారపక్షం దూకుడు ధోరణితో సభను ఇంకాస్త వేడెక్కించి అంశాన్ని పక్కదోవ పట్టించేది. అదీ కాకుంటే సభ నుంచి ప్రతిపక్ష సభ్యుల్ని బలవంతంగా బయటకు పంపేది. ఒక దశలో అధికార పక్షాన్ని ప్రశ్నించి ప్రయోజనం లేదనే పరిస్థితిలో ప్రతిపక్ష సభ్యులే నిర్వీర్యం అయ్యే వాతావరణం కల్పించారు. ఇలా ఎన్నో టక్కుటమార విద్యలతో నాడు అధికారపక్షం ముందుకు నడిచింది. అందుకు పూర్తి భిన్నంగా రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ అసెంబ్లీ నడుస్తోంది. తనకే సర్వం తెలుసు అనుకునే నాయకులకు పూర్తి భిన్నంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి వుంది. ఆయన సభలో మాట్లాడుతున్నప్పుడు పదేపదే సంబంధిత మంత్రులు, ఆయా ప్రాంతాల, వర్గాల, శాసనసభ్యుల పేర్లను ప్రస్తావించడం, వారి అభిప్రాయాలకు విలువివ్వడం చూశాం. ఈ పరిణతి లేక అధికారపక్షం నుంచి ప్రతిపక్షానికి పడిపోయిన బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కనీసం ఆ బాధ్యతలు కూడా సరిగా నిర్వర్తించలేక సభకు దూరంగా వుండటాన్ని తెలంగాణ సమాజం జాగ్రత్తగా గమనిస్తోంది. పేరుకు విద్యావంతులైన వాళ్లు కింద పద్దా పైచేయి తమదే అంటున్నారు. నిజంగా సమాజాన్ని చదువుకున్న విద్యాధికులు పై మెట్టులో ఉన్నప్పటికీ వినయంగా ఉంటున్నారు. తెలంగాణ సమాజానికి ప్రస్తుతం ఇలాంటి నాయకత్వమే అవసరం. ఈ బీజాలు భవిష్యత్తులో బలమైన, నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ నమూనాకి బాటలేస్తాయి.

# వరలక్ష్మీ వ్రతం ప్రాశస్త్యం ఈజీగా చేసుకోవాలంటే..



శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతాన్ని చేసుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ వ్రతం గురించి సాక్షాత్తూ పరమేశ్వరుడే పార్వతీదేవికి చెప్పినట్టు 'స్కాంద పురాణం' పేర్కొంటోంది. భక్తుల పాలిట వరాల కల్పవల్లి అయిన వరలక్ష్మి రూప, గుణ విశేషాలన్నీ శ్రీసూక్తంలో ప్రస్తావితమై ఉన్నాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. "వర'అంటే శ్రేష్ఠమైన అని అర్థం కూడా ఉంది.

### సిద్ధ లక్ష్మీ మోక్ష లక్ష్మీ జయలక్ష్మీ సరస్వతి
### శ్రీ లక్ష్మీ వరలక్ష్మీశ్చ ప్రసన్న మమ సర్వదా

కార్యసిద్ధి, సంసారబంధ విమోచనం వల్ల సిద్ధించే మోక్షం, ఆటంకాలను అధిగమించి పొందే జయం, విద్య, సంపద, శ్రేష్టత... ఇవన్నీ వరలక్ష్మీ స్వరూపమైన సద్గుణాలు. ఆ గుణాలను పొందడానికి ఉద్దేశించినదే వరలక్ష్మీ వ్రతం. అంతటి విశిష్టమైన ఈ వ్రతాన్ని ఆచరించి, లక్ష్మీ అనుగ్రహాన్ని పొందడానికి తగిన ప్రవర్తన కలిగి ఉండాలని చారుమతి పాత్ర ద్వారా శ్రీ వరలక్ష్మీ వ్రతకథ చెబుతోంది. ఈ వ్రతం రోజు చదివే వరలక్ష్మీ కథలో.. సాక్షాత్తూ లక్ష్మీ దేవే కలలో సాక్షాత్కరించి, వ్రత విధానాన్ని వివరించడం.. గృహిణిగా చారుమతి ఆదర్శనీయతకు నిదర్శనం. నిస్వార్థత, తోటివారికి మేలు కలగాలనే మనస్తత్వం, ఎలాంటి భేదభావాలు లేకుండా అందరినీ కలుపుకొని పోయే సహృదయత కలిగిన వారినే లక్ష్మీదేవి అనుగ్రహిస్తుందని ఈ కథ తెలియజేస్తోంది. ఈ లక్షణాలను అందరూ అలవరచుకోవాలనే సందేశాన్ని ఇస్తోంది.

### పూజా విధానం..

భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. ఈ వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అనే అర్థం కూడా ఉంది. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటికి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఇంటి ఆచారాన్ని బట్టి కలిశం ఏర్పాటు చేసుకుని పూజ చేసుకోవడం లేదా అమ్మవారి ఫొటో లేదా రూపును తెచ్చుకుని పూజించాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

### తోరం తయారు చేయు విధానం..

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

### ఆ రోజు వీలుకాకపోతే..

శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్నిఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేయకోవచ్చు. వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు,వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

### కేవలం వరాల కోసం కాదు..

లక్ష్మీ పూజ అంటే కేవలం ధన, కనక, వస్తు రూపాలను అర్థించడానికి కాదు... భావ దారిద్ర్యాన్ని తొలగించాలని ప్రార్థించడానికి. మంచి గుణాలు, సంపద, ఉత్సాహం, కళాకాంతులు, ఆనందం, శాంతం, పెద్దల పట్ల గౌరవం, సామరస్యం, మంచి మనస్తత్వం, లోకహితాన్ని కోరుకోవడం.. ఇవన్నీ లక్ష్మీప్రదమైన లక్షణాలు. వాటిని కోరుకుంటూ లక్ష్మీ పూజ చేసి ఆ తల్లి అనుగ్రహాన్ని పొందాలి.

## బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం.. అలాంటి చర్చ లేదు..



**హైదరాబాద్, :** బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని.. అలాంటి చర్చ బీజేపీ లో లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా మాట్లాడుకుంటునరేమో.. దాన్ని బట్టి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉండొచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించిందని మండిపడ్డారు. పూర్తి స్థాయి లో రుణమాఫీ ఈ ప్రభుత్వం చేయలేదు.. ప్రజల్ని రైతుల్ని సీఎం మోసం చేశారని అన్నారు. హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అడ్డగోలుగా కూలగొట్టి అధికారం వారికి ఎవరు ఇచ్చారన్నారు. పరిధిలో ఉన్న భూములు ప్రభుత్వ భూములు కాదు.. అవి రైతులవి అన్నారు. అప్పట్లో ఎందుకు నిర్మాణాలకు అనుమతి ఇచ్చారన్నారు. ఇక పై నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దన్నారు. – లోపల ప్రాంతాల విలీనం అనేది ఏదో గీతలు గీసినట్టు ఉండకూడదు అన్ని అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీ గ్రాఫ్ ఏమీ పడిపోలేదు ఒక్కో సారి ఒక్కోలా ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు పై నాకు ఎలాంటి సమాచారం లేదు పార్టీ చూసుకుంటుందని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల విషయం లో గతం లో కేటీఆర్ మాట్లాడినట్టే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులు అనేది తప్పన్నారు. లోకల్ వారిని ప్రోత్సహించాలన్నారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై సీఎం చిట్ చాట్..



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు..! బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి,:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పుపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంగా పుట్టపర్తి కాకుండా హిందూపురాన్ని జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు బాలయ్య.. ఈ రోజు తన నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.. స్వయంగా టిఫిన్ వడ్డించారు.. ఆ తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా గడిపారు.. అయితే, ఈ పర్యటనలోనే ఆయన హిందూపురంను జిల్లా కేంద్రంగా మార్చాలనే ప్రతిపాదనలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు.. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.. అంతేకాదు.. సత్యసాయి జిల్లా పేరులో ఎలాంటి మార్పు చేయకుండా.. జిల్లా హెడ్ క్వార్టర్ ను హిందూపురం చేయాలంటూ గతంలోనే బాలకృష్ణ ఆందోళన చేపట్టిన విషయం విదితమే.. తాజాగా బాలకృష్ణ వ్యాఖ్యలతో మరోసారి సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు తప్పదా? అనే చర్చ నడుస్తోంది. కాగా, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్లో ఒక జిల్లా జిల్లాల పునర్వ్యవస్థీకరణ భాగంగా 2022లో పాత అనంతపురం జిల్లాలో నుండి ఈ జిల్లా ఏర్పడింది. జిల్లా కేంద్రం పుట్టపర్తిగా నిర్ణయించారు.. అయితే, శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద పట్టణంగా హిందూపురం ఉంది.. దాంతో.. అప్పటి నుంచి అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ.. హిందూపురంను శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా చేయాలని డిమాండ్ వినిపిస్తూ వస్తున్నారు. మరి, ఇప్పుడు ప్రభుత్వం కూడా మారడంతో అటువైపు అడుగులు పడతాయేమో చూడాలి.

## కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం.. పీసీసీ చీఫ్ గా కేటీఆర్..!



అతి త్వరలో కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం తథ్యం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విలియం అనంతరం కేసీఆర్ కు ఏఐసీసీ, కేటీఆర్ కు పీసీసీ చీఫ్, కవితకు రాజ్యసభ సీటు ఖాయం అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీల సొంతం. అయితే కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం లేదు. బీఆర్ఎస్ ను వీలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూరత్వం. ఆప్ పార్టీని విలీనం చేసుకుంటేనే సిసోడియాకు బెయిల్ వచ్చిందా అని ప్రశ్నించిన బండి.. బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ న్యాయస్థానాలపై బురదచల్లుతురా అని అన్నారు. కవిత బెయిల్ పై కావాలనే బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుంది. అయితే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు అని అడిగిన బండి.. నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుంది కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరు అని తెలిపారు.

# కార్ ఆసుపత్రిలో విధ్వంసం

### అర్ధరాత్రి వేళ లోపలికి చొరబడి రెచ్చిపోయిన దుండగులు
### కర్రలు, ఇటుకలు, ఇనుప రాడ్లతో దాడి
### సీసీటీవీ కెమెరాలు, వైద్య పరికరాలు ధ్వంసం
### పోలీసుల్ని వెంటాడి వారిపైకి రాళ్లు రువ్విన వైనం
### హత్య కేసు ఆధారాల మాయానికి ప్రయత్నం
### ఇప్పటిదాకా 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య వ్యవహారం మరో మలుపు తిరిగింది. యువ వైద్యురాలు శవమై కనిపించిన ప్రభుత్వ ఆర్.జి.కార్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో దుండగులు వీరంగం సృష్టించారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత ఆసుపత్రి ప్రాంగణంలోకి చొరబడ్డారు. అడ్డొచ్చిన నర్సులను నెట్టేశారు. కర్రలు, ఇటుకలు, ఇనుప రాడ్లతో వార్డుల్లో విధ్వంసానికి దిగారు. ఎమర్జెన్సీ, ఔట్ పేషెంట్స్ వార్డులు, నర్సింగ్ స్టేషన్, మెడిసిన్ స్టోర్‌లో పరికరాలు, ఔషధాలను చిందరవందర చేశారు. హత్య కేసు ఆధారాలు చెరిపేసేందుకు ప్రయత్నించారు. సీసీటీవీ కెమెరాలను పగులగొట్టారు. జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేస్తున్న వేదికను సైతం ధ్వంసం చేశారు. ఆ సమయంలో అక్కడ పోలీసులు పరిమిత సంఖ్యలోనే ఉండడంతో విధ్వంసాన్ని అడ్డుకోలేకపోయారు. పై అధికారులకు సమాచారం చేరవేయడంతో అదనపు బలగాలు రంగంలోకి దిగాయి. పోలీసుల రాకను గమనించిన దుండగులు రాళ్లు విసిరారు. దాంతో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో అక్కడి నుంచి పరారయ్యారు. 40 మందికిపైగా దుండగులు నిరసనకారుల రూపంలో ఆసుపత్రిలోకి ప్రవేశించారని పోలీసు అధికారులు చెప్పారు. రాళ్ల దాడిలో పోలీసు వాహనంతోపాటు మరో రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. కొందరు పోలీసులు గాయపడ్డారని వెల్లడించారు. ఇప్పటిదాకా 12 మంది దుండగులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

### రోగుల హాహాకారాలు

ఆసుపత్రి వార్డుల్లో దుండగులు వీరవిహారం చేస్తుండడంతో రోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బయటకు పరుగులు తీశారు. చికిత్స పొందకుండానే కొందరు సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. విలువైన వైద్య పరికరాలు, ఔషధాలను దండుగులు ఎత్తుకుపోయినట్లు తెలిసింది. విధ్వంసం జరుగుతున్న సమయంలో ఆసుపత్రిలో విధుల్లో ఉన్న పోలీసులు చేతులెత్తేశారు. ప్రాణభయంతో పరుగులు తీశారు. నర్సులకు కేటాయించిన వార్డుల్లో ఆశ్రయం పొందారు. తమను దాచిపెట్టండి అంటూ ఇద్దరు పోలీసులు వేడుకున్నారని ఓ నర్సు చెప్పారు.

### నిరసన వ్యక్తం చేసిన డాక్టర్లు, నర్సులు

ప్రభుత్వ ఆసుపత్రిలో దుండగుల వీరంగం పట్ల డాక్టర్లు, నర్సులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో బైఠాయించారు. తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమపై దాడులను సహించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పోలీసుల సమక్షంలోనే దుండగులు రెచ్చిపోయారని, తమపై చెయ్యి చేసుకున్నారని ఆరోపించారు. తమ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, ఉద్యమాన్ని విరమించుకొనేలా చేయాలన్నదే వారి ప్రయత్నమని చెప్పారు. ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

### దుమ్మెత్తిపోసుకున్న మమత, బీజేపీ

ఆస్పత్రి విధ్వంసంపై మమత, బెంగాల్ బీజేపీ నేతలు పరస్పరం దుమ్మెత్తిపోసుకున్నారు. సీపీఎం, బీజేపీ కార్యకర్తలే విధ్వంసానికి పాల్పడ్డారని మమత ఆరోపించగా, అది ఆమె పంపిన తృణమూల్ గూండాల పనేనని బీజేపీ తిప్పికొట్టింది. ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఆస్పత్రి విధ్వంస ఘటన పౌర సమాజానికి సిగ్గుచేటని బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోసు అన్నారు. దాన్ని తీవ్రంగా ఖండించారు.


### వైద్యుల దేశవ్యాప్త సమ్మె

వైద్యురాలి హత్యకు నిరసనగా శనివారం వైద్యుల దేశవ్యాప్త సమ్మెకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని తెలిపింది. మరోవైపు దీనిపై నిరసనలు కొనసాగించాలని ఫోర్డా నిర్ణయించింది. తమ డిమాండ్లను పరిష్కారంపై కేంద్ర మంత్రి నుంచి జేపీ నడ్డా లిఖితపూర్వక హామీ ఇవ్వనందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది.

### సీబీఐ దర్యాప్తు వేగవంతం

వైద్యురాలి కేసులో సీబీఐ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. గురువారం బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడి హత్యపై వివరాలు సేకరించారు. ఆమె స్నేహితుల గురించి ఆరా తీశారు. కార్ ఆసుపత్రి వైద్యులతోనూ మాట్లాడారు. మాజీ మెడికల్ సూపరింటెండెంట్, వైస్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్, ఛెస్ట్ డిపార్టుమెంట్ చీఫ్‌ను విచారించారు.

# మళ్లీ తెరపైకి పౌరస్మృతి




వరసగా మూడోసారి గద్దెనెక్కిన తర్వాత ఎర్రకోట బురుజులపై నుంచి చేసిన తొలి ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలకమైన అంశాలు ప్రస్తావించారు. అందులో ప్రధానమైనది ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ). ఇప్పుడున్న 'మతతత్వ పౌరస్మృతి' స్థానంలో 'సెక్యులర్ పౌరస్మృతి' రావా ల్సిన అవసరం ఉందన్నది మోదీ నిశ్చితాభిప్రాయం. నిజానికి ఇదేమీ కొత్త కాదు. ఇంతక్రితం సైతం పలు సందర్భాల్లో యూసీసీ గురించి ఆయన మాట్లాడారు. నిరుడు జూన్‌లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సదస్సులో దీనిపై ఆయన గొంతెత్తారు. ఆ మాటకొస్తే పూర్వపు జనసంఘ్ నుంచీ బీజేపీ దీన్ని తరచూ చెబుతోంది. కనుక ఇందులో కొత్త ఏమున్నదని అనిపించవచ్చు. అయితే గతంలో ప్రస్తావించటానికీ, ఇప్పుడు మాట్లాడటానికీ మధ్య మౌలికంగా వ్యత్యాస ముంది. గత పదేళ్ల నుంచి ఆయన ఎన్డీయే ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నా బీజేపీకి సొంతంగానే పాలించగల సత్తా ఉండేది. ఇప్పుడు కూటమి పక్షాలపై ఆధారపడక తప్పనిస్థితి వచ్చింది. ప్రధాని తాజా ప్రసంగంలో ఇంకా అవినీతి, మహిళల భద్రత, ఒకే దేశం-ఒకేసారి ఎన్నికలు వంటివి కూడా చోటుచేసుకున్నాయి. నిజానికి ఎర్రకోట బురుజు ప్రసంగం లాంఛనమైన అర్థంలో విధాన ప్రకట నేమీ కాదు. కానీ రాగల అయిదేళ్ల కాలంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చేయదల్చుకున్నదేమి టన్న విషయంలో ఆయన స్పష్టతతో ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. మనం పూర్తి స్థాయి సెక్యులర్ దేశంగా మనుగడ సాగించాలని తొలి ప్రధాని నెహ్రూ మొదలు కొని స్వాతంత్ర్యోద్యమ నాయకులందరూ భావించారు. యూసీసీ గురించి రాజ్యాంగ నిర్ణాయక సభలో లోతైన చర్చే జరిగింది. రాజ్యాంగసభ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సైతం యూసీసీ ఉండితీరాలని కోరుకున్నారు. సభ్యుల్లో కొందరు వ్యతిరేకిస్తే... అనుకూలంగా మాట్లాడినవారిలో సైతం కొందరు ఇది అనువైన సమయం కాదన్నారు. ఎందుకంటే అప్పుడున్న పరిస్థితులు భిన్నమైనవి. దేశ విభజన సమయంలో ఇరుపక్కలా మతోన్మాదులు చెలరేగిపోయారు. నెత్తురుటేర్లు పారించారు. పరస్పర అవిశ్వాసం, అపనమ్మకం ప్రబలటంతో ఇళ్లూ, వాకిళ్లూ, ఆస్తులూ అన్నీ వదిలి లక్షల కుటుంబాలు ఇటునుంచి అటు... అటునుంచి ఇటూ వలసబాట పట్టారు. అదే సమయంలో పాకిస్తాన్ ఆవిర్భావానికి కారకుడైన మహమ్మద్ అలీ జిన్నా మరింత రెచ్చగొట్టే ప్రకటన చేశారు. భారత్‌లో ముస్లింలకు మనుగడ ఉండబోదని, వారిని అన్ని విధాలా అణిచేస్తారని దాని సారాంశం. అలాంటి సమయంలో యూసీసీని తీసుకొస్తే అనవసర అపోహలు బయల్దేరి పరిస్థితి మరింత జటిలమవుతుందని అందరూ అనుకున్నారు. అందువల్లే హక్కుల్లో భాగం కావాల్సిన యూసీసీ కాస్తా 44వ అధికరణ కింద ఆదేశిక సూత్రాల్లో చేరింది. ఆ సూత్రాలన్నీ ప్రభుత్వాలు నెరవేర్చాల్సిన అంశాలు. అయినా ఇతర అధికరణాల అమలు కోసం వెళ్లినట్టుగా కోర్టుకు పోయి వాటి అమలుకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరటం సాధ్యం కాదు. అందువల్లే సుప్రీంకోర్టు వివిధ తీర్పుల్లో యూసీసీని తీసుకురావలసిన అవసరాన్ని పాలకులకు గుర్తుచేసి ఊరుకుంది. చిత్రమేమంటే పర స్పర పూరకాలు కావలసిన హక్కులూ, ఆదేశిక సూత్రాలూ కొన్ని సందర్భాల్లో విభేదించుకుంటాయి. ఉదాహరణకు 25 నుంచి 28వ అధికరణ వరకూ పౌరులకుండే మత స్వేచ్ఛ గురించి మాట్లాడ తాయి. ఆదేశిక సూత్రాల్లో ఒకటైన యూసీసీపై చట్టం తెస్తే సహజంగానే అది మత స్వేచ్ఛను హరించినట్టవుతుంది. కనుక ఈ రెండింటి మధ్యా సమన్వయం సాధించాలి. గతంలో చాలా సందర్భాల్లో ఇలా చేయకతప్పలేదు. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' ప్రభావితం కాని రీతిలో ఆ పని చేయాలి. ఆ సంగతలా ఉంచి యూసీసీ తీసుకురాదల్చుకుంటే ఇస్లామ్‌ను అనుసరించేవారికి మాత్రమే కాదు... హిందూ, క్రైస్తవ, పార్సీ మతస్థులపైనా ప్రభావం పడుతుంది. కొంత హెచ్చుతగ్గులు ఉండొచ్చుగానీ దాదాపు అన్ని మతాలూ స్త్రీల విషయంలో వివక్షాపూరితంగానే ఉన్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత (పర్సనల్) చట్టాలకొచ్చేసరికి ఇది బాహాటంగా కనబడుతుంది. వీటి మూలాలు వందలు, వేల ఏళ్ల నుంచి పరంపరగా వస్తూవున్న సంప్రదాయాల్లో ఉండటం, మారు తున్న కాలానికి అనుగుణంగా సవరించుకోవటానికి సిద్ధపడకపోవటం సమస్య. వివాహం, విడా కులు, పునర్వివాహం, వారసత్వం, ఆస్తి హక్కు, బహుభార్యాత్వం వంటి అంశాల్లో స్త్రీలకు వివక్ష ఎదురవుతోంది. అయితే రాజ్యాంగం హామీ ఇచ్చిన లింగసమానత్వం లేని పక్షంలో అలాంటి చట్టా లను సుప్రీంకోర్టు కొట్టివేసిన సందర్భాలున్నాయి. పార్శీల్లో అన్య మతస్థుణ్ణి పెళ్లాడిన మహిళలకు వారసత్వ ఆస్తిలో భాగం ఇవ్వరు. పార్శీ పురుషుడికి అది వర్తించదు. అన్ని అంశాలనూ సవివరంగా చర్చించేందుకూ... అన్ని మతాచారాల వివక్షను తొలగించటానికీ సిద్ధపడుతున్నారన్న అభిప్రాయం కలిగిస్తే యూసీసీ రూపకల్పన సమస్యేమీ కాదు. దానికి ముందు మైనారిటీల విశ్వాసం పొందాలి. కోల్‌కతాలో ఇటీవల మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య నేపథ్యంలో మహిళల భద్రత అంశాన్ని మోదీ ప్రస్తావించారు. ఇక భారత్‌లో అవినీతి పెచ్చుమీరిందని గణాంకాలు వెల్లడి స్తున్న నేపథ్యంలో కఠినంగా ఉంటామన్న సంకేతాలిచ్చారు. కానీ అలాంటి ఆరోపణలున్న నేతలు బీజేపీలోనో, దాని మిత్రపక్షంగానో ఉన్నప్పుడూ... వారిపై కేసుల దర్యాప్తు మందగిస్తున్నప్పుడూ దీన్ని జనం ఎంతవరకూ విశ్వసించగలరన్నది ఆలోచించుకోవాలి. మొత్తానికి యూసీసీ అంశాన్ని ప్రధాని మరోసారి తెరపైకి తెచ్చారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా ఎటువంటి స్పందన వస్తుందో, ఎన్డీయే కూటమిలోని ఇతర పక్షాల వైఖరి ఏ విధంగా ఉంటుందో ముస్ముందు తెలుస్తుంది.

# నాలుగు దశాబ్దాలైనా అదే కథ!



గత నెల 27న జరిగిన నీతి ఆయోగ్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, బిహార్, హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, పుదుచ్చేరి రాష్ట్రాల ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరయినా తన ఉపన్యాసం పూర్తికాక ముందే మైక్ కట్ చేశారని వాకౌట్ చేశారు. సరిగ్గా నలభై సంవత్సరాల క్రితం ఇటువంటి సంఘటన జరిగిన సందర్భం ఒకటి గుర్తుకొస్తున్నది. జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా నాయకత్వాన గల మంత్రివర్గాన్ని రద్దు చేసి, ఆయన బావ జి.ఎం. షాను ముఖ్యమంత్రిని చేసింది అప్పటి ఇందిరాగాంధీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం. దానిపై నలుగురు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు చరణ్‌సింగ్, చంద్రశేఖర్, జూ పట్నాయక్, వాజ్‌పేయి వంటి 19 మంది ప్రతిపక్ష నేతలు ఎన్‌టిఆర్ అధ్యక్షతన ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో జూలై 10న సమావేశమై ఈ దుందుడుకు చర్యను ఖండిస్తూ తీర్మానించి, ఈ దుశ్చర్యను సరిదిద్దవలసిందిగా రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్‌ను కలిసి వివరించాలని నిర్ణయించారు. ఆ తరువాత 12వ తేదీన జాతీయ అభివృద్ధి మండలి సమావేశం జరిగింది. దానికి ముఖ్యమంత్రుల ఉపన్యాసాన్ని ముందుగానే తయారుచేసి, దానిని ముద్రించి అచ్చుప్రతులను కూడా కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి అందజేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికా శాఖ, ఆర్థిక శాఖ అధికారులతోనూ చర్చించి, ఎన్‌టిఆర్ ఉపన్యాసాన్ని రూపొందించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఇందిరాగాంధీ ముందుగా అధ్యక్షోపన్యాసం చేశాక, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న శంకరరావు చవాన్ మాట్లాడారు. అకారాది క్రమంలో తొలుత మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ముందుగా రూపొందించిన ఉపన్యాసాన్ని పక్కన పడేసి, జేబులో నుంచి చిన్న కాగితాన్ని తీసి రాజకీయ ఉపన్యాసం మొదలుపెట్టారు. "జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని కేంద్రం కుట్ర చేసి పడగొట్టి, జి.ఎం. షాకు పట్టం గట్టడాన్ని తీవ్రంగా ఖండించి, ఈ దుందుడుకు దూకుడులో లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన జగ్‌మోహన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తరువాత సర్కారియా కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను పునర్నిర్వచించాలని రాజకీయ ఉపన్యాసం చేశారు. ఇటువంటి రాజకీయ ఉపన్యాసాలకు, చర్చలకు ఇది వేదిక కాదని, చర్చలను తప్పుతోవకు మళ్లించవద్దని, ప్రధాని పదే పదే హెచ్చరించినా, తన ధోరణిలోనే ఉపన్యాసాన్ని కొనసాగించి, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేశారు. ఎన్‌టిఆర్ ఉపన్యాసాన్ని అడ్డుకోరాదని ప్రధానితో వాదించిన ముగ్గురు ముఖ్యమంత్రులు- జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, నృపేన్ చక్రవర్తి- కూడా ఎన్‌టిఆర్‌తో పాటే వాకౌట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారులు కూడా సమావేశం నుంచి ముఖ్యమంత్రితో బయటకు రావడానికి లేస్తే, వారిని కూర్చోమని ఎన్‌టిఆర్ సైగ చేశారు. తరువాత సమావేశం ప్రతిపక్ష ముఖ్యమంత్రుల బాధ్యతారహిత ప్రవర్తనను ఖండిస్తూ తీర్మానం చేసింది. సమావేశంలో ప్రధాని, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గుసగుసలాడుకొని వాకౌట్ చేసిన ముఖ్యమంత్రులకు సహాయకులుగా వచ్చిన ఆయా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా సమావేశం నుంచి బయటకు వెళ్లాలని ప్రకటించారు. రాజకీయ ఉపన్యాసం సంఘటనతో ఇందిరాగాంధీ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న కేంద్ర-రాష్ట్ర సంబంధాలు మరింత సంక్లిష్టమయ్యాయి. కొద్ది రోజులకే ఎన్‌టిఆర్ గుండె శస్త్రచికిత్సకు అమెరికా వెళ్లడం, ఆయన అక్కడుండగానే ఇక్కడ ఆగస్టు సంక్షోభం ఏర్పడడం, స్వాతంత్ర్య దినోత్సవం నాటికి హైదరాబాద్‌కు చేరుకున్న ఎన్‌టిఆర్‌కు ఇటువంటి పరిస్థితి ఎదురవడం- ఈ పరిణామాలన్నీ చూశాం. చివరిగా చెప్పవచ్చేదేమంటే నలభై ఏళ్లుగా అదే కథ నడుస్తున్నది.